తొలివార్త

RNI : TGTEL/25/A0357

ప్రజా గళం మా కలం.....

www.tolivaartha.com

తెలుగు దిన పత్రిక

www.epaper.tolivaartha.com



ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : లింగాల నరేందర్ గౌడ్ సంపుటి : 02 సంచిక : 198 మంగళవారం 24 - 11 - 2026 వెల : 4/- పేజీలు : 08

Published From : Rangareddy , Circulated at : Hyderabad, Medchal, Malkajgiri, Suryapet, Nalgonda, Jangaon Khammam, Mahaboobnagar, Narayanpet, Warangal , Mancherial

ఫేసియల్ రికగ్నిషన్‌తో

గ్లోబల్ సమ్మిట్

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- గ్లోబల్ సమిట్‌పై ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు
- కార్యక్రమ ఏర్పాట్లు, విధుల్లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు
- ఫేసియల్ రికగ్నిషన్‌తో గ్లోబల్ సమ్మిట్ ప్రతినిధులకు ప్రవేశం
- గ్లోబల్ సమిట్‌పై ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష



తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 23 : గ్లోబల్ సమ్మిట్ 2026కు రానున్న ప్రతినిధుల కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లలో అధికారులు నిర్లక్ష్యం చేస్తే సహించేది హెచ్చరించారు. గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై బోధి పెవెలియన్‌లో సమీక్ష చేశారు. ఫేసియల్ రికగ్నిషన్ ద్వారా గ్లోబల్ సమ్మిట్ ప్రతినిధులకు ప్రవేశం కల్పించాలని తెలిపారు.డెలిగేట్లతో అత్యంత మర్యాదగా వ్యవహరించేలా విధుల్లో ఉన్న అధికారులకు శిక్షణ ఇవ్వాలని రేవంత్ రెడ్డి సూచించారు. ప్రతినిధుల కోసం ఫుడ్ కోర్టులు, మెరుగైన ఇంటర్నెట్ నెట్‌వర్క్ సదుపాయం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విమానాశ్రయంలో దిగినప్పటి నుంచి తిరిగి వెళ్లే వరకు అతిథుల కోసం ప్రత్యేక లైజనింగ్ ఆఫీసర్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని తెలిపారు. సమ్మక్క సారలమ్మ ఆలయంలోని తోరణాల నమూనాలను గ్లోబల్ సమ్మిట్‌లో ఉపయోగించాలని రేవంత్‌రెడ్డి చెప్పారు. సమ్మిట్‌లో భాగంగా - మిగతా 2 లో



కేటీఆర్ ఊహా ప్రపంచంలో బతుకుతున్నారు

- భట్టి ఘాటు వ్యాఖ్యలు
- బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఇక కలేనన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- కేటీఆర్ వాస్తవాలు వదిలేసి సోషల్ మీడియా లోకంలోనే ఉంటున్నారని వ్యాఖ్య
- తమ గత వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే బీఆర్ఎస్ ఆరోపణలు చేస్తోందన్న విమర్శ

తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 23 : తెలంగాణలో ప్రజలకు సంక్షేమం అందిస్తూ, రాష్ట్ర ప్రయోజనాల - మిగతా 2 లో

గోదావరి పుష్కరాల అభివృద్ధి పనులకు

రూ.1,115 కోట్ల కేటాయింపు



- గోదావరి పుష్కరాల లోగో డిజైన్ వర్క్ షాప్‌లో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్‌తో పాటు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు
- ప్రధాన ఆలయాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు
- 2027 జూన్ 26 నుంచి జులై 07 తేదీ వరకు 77 ప్రాంతాల్లో ఘనంగా పుష్కరాలు

తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 23 : గోదావరి పుష్కరాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేపడుతోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గోదావరి పుష్కరాలను పురస్కరించుకొని లోగో, ట్యాగ్‌లైన్ రూపకల్పనపై ఇవాళ మాసబ్ ట్యాంక్‌లోని జేఎన్టీయూ ఫైన్ ఆర్ట్స్ కళాశాలలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్‌షాప్‌లో మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో - మిగతా 2 లో



సూరత్-బిలిమోరా మధ్య బుల్లెట్ రైలు ట్రయల్ రన్

- కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ కీలక అప్‌డేట్
- మే 2027లో సూరత్-బిలిమోరా మధ్య బుల్లెట్ రైలు ట్రయల్స్
- గంటకు 280 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించనున్న బి-28 రైలు
- 2029 నాటికి థానే వరకు విస్తరించనున్న సేవలు
- 508 కిలోమీటర్ల మేర శరవేగంగా సాగుతున్న ప్రాజెక్టు పనులు

తొలివార్త,ఢిల్లీ, నవంబర్ 23 : దేశంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తొలి బుల్లెట్ రైలు ప్రాజెక్టు మరో కీలక మైలురాయికి చేరుకుంది. ముంబై-అహ్మదాబాద్ హైస్పీడ్ రైల్ కారిడార్‌లో భాగంగా గుజరాత్‌లోని సూరత్-బిలిమోరా మధ్య గల 50 కిలోమీటర్ల మార్గంలో 2027 మే నెలలో ప్రయోగాత్మక పరీక్షలు (ట్రయల్ రన్స్) ప్రారంభం కానున్నాయని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. దేశంలో హైస్పీడ్ రైలు వ్యవస్థకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరీక్షలు జరగనున్న మొట్టమొదటి మార్గం ఇదే కావడం విశేషం.ఈ మార్గానికి సంబంధించి విద్యుద్దీకరణ పనులు ఇప్పటికే పూర్తయ్యాయని రైల్వే మంత్రి తెలిపారు. ఎలివేటెడ్ ట్రాక్‌పై ఉన్న అప్, డౌన్ లైన్లకు నవంబర్ 20న విజయవంతంగా విద్యుత్ సరఫరాను ప్రారంభించారు. ఈ కారిడార్ కోసం అత్యాధునిక 2ఞ25 కేవీ ట్రాక్షన్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. బిలిమోరా వద్ద ట్రాక్షన్ సబ్‌స్టేషన్ పనులు కూడా ముగిశాయి. ఇక ఈ సెక్షన్‌లో మిగిలి ఉన్న సిగ్నలింగ్ పనులను వచ్చే ఏడాది జనవరి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి పేర్కొన్నారు.ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్టును దశలవారీగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇందులో భాగంగా అహ్మదాబాద్ నుంచి వాపీ వరకు ఉన్న విభాగాన్ని 2027 చివరి నాటికి పూర్తి చేయాలని ప్రణాళిక రూపొందించారు. అనంతరం 2029 నాటికి ఈ సేవలను మహారాష్ట్రలోని థానే వరకు విస్తరించనున్నారు. దేశంలో మొట్టమొదటి కమర్షియల్ హైస్పీడ్ రైలు సర్వీస్ 2027 చివరి త్రైమాసికంలోనే ప్రారంభం - మిగతా 2 లో

నేపాల్ అభివృద్ధికి రూ.24 వేల కోట్ల

ఆర్థిక సాయం



- భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు బలపేతమే లక్ష్యం
- భారత్-నేపాల్ ప్రధానుల సంయుక్త ప్రకటన చేశారు
- ప్రధాని మోదీ, నేపాల్ ప్రధాని బాలేందర్ షా సమక్షంలో ఒప్పందాలు చేసుకున్నారు

తొలివార్త,ఢిల్లీ, నవంబర్ 23 : నేపాల్‌లో అభివృద్ధి పనులకు భారత్ రూ. 24 వేల కోట్ల సాయం అందించనుంది. ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు బలపేతమే లక్ష్యంగా భారత్‌లో పర్యటిస్తున్న నేపాల్ ప్రధాని బాలేంద్ర షా దిల్లీలోని - మిగతా 2 లో



పాకిస్థాన్‌లో తీవ్ర గ్యాస్ సంక్షోభం

- వంట చేసుకోలేక ప్రజల అవస్థలు
- వంట గ్యాస్ కొరతతో ఆకాశాన్నంటిన ఎల్పీజీ ధరలు
- ఖైబర్ పఖ్తుంఖ్వాలో కిలో ఎల్పీజీ ధర 600 రూపాయలకు పైగా పెంపు
- గ్యాస్ దొరక్క వంట కోసం కట్టెలు, బొగ్గు వాడుతున్న నగరవాసులు

తొలివార్త,ఢిల్లీ, నవంబర్ 23 : పాకిస్థాన్‌లో గ్యాస్ సంక్షోభం రోజురోజుకు తీవ్ర తరమవుతోంది. ముఖ్యంగా ఖైబర్ - మిగతా 2 లో

విశాఖలో ఆసియాన్-ఇండియా సదస్సు



- బ్లూ ఎకానమీపై నారా లోకేశ్ కీలక ప్రసంగం
- విశాఖలో ఘనంగా ఆసియాన్-ఇండియా మారిటైమ్ సదస్సు
- ఏపీని గ్లోబల్ మారిటైమ్ గేట్‌వేగా తీర్చిదిద్దుతామన్న లోకేశ్
- రాష్ట్రంలో శరవేగంగా నాలుగు నూతన పోర్టుల నిర్మాణం

వెస్ట్ బెంగాల్ పేరు పశ్చిమ్ బంగా!

- వెస్ట్ బెంగాల్ పేరు మార్పునకు రంగం సిద్ధం
- వెస్ట్ బెంగాల్ పేరును పశ్చిమ్ బంగాగా మార్చేందుకు కేబినెట్ ఆమోదం
- డిసెంబర్ 9న అసెంబ్లీలో అధికారికంగా తీర్మానం ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం
- జాతీయ సదస్సుల్లో ప్రాధాన్యత దక్కేందుకే అక్షర క్రమం మార్పు - మిగతా 2 లో

13 కార్పొరేషన్లలో కొలువుదీరిన

కొత్త పాలకవర్గాలు

- అట్టహాసంగా సాగిన ప్రమాణ స్వీకారాలు
- ఏపీలో 13 నగర పాలక సంస్థలకు సంబంధించి , మేయర్లుకార్పొరేటర్లు ప్రమాణ స్వీకారం చేశారు
- అనంతరం డిప్యూటీ మేయర్‌ను ఎన్నుకున్నారు
- విజయవాడ మేయర్‌గా వంగవీటి రాధా ప్రమాణ స్వీకారం



తొలివార్త,అమరావతి, నవంబర్ 23 : ఏపీలో తొలివిడతలో ఎన్నికలు జరిగిన 13 మున్సిపల్ కార్పొరేషన్లలో కొత్త పాలకవర్గాలు ఇవాళ కొలువుదీరాయి. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఉదయం 11 గంటలకు మేయర్లు, కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా సాగింది. సభ్యుల ప్రమాణ స్వీకార ప్రక్రియ ముగిసిన వెంటనే డిప్యూటీ మేయర్లను పరోక్ష పద్ధతిలో చేతులెత్తి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇవాళ్టి నుంచే సభ్యుల పదవీకాలం ఐదేళ్ల పాటు ఉండనుంది.విశాఖపట్నం, విజయవాడ, విజయనగరం, ఏలూరు, మచిలీపట్నం, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం 1. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా జనసేన నేత వంగవీటి రాధాకృష్ణ ప్రమాణం చేశారు. ఈ మేరకు వీఎంసీ కార్యాలయంలో అభిమానులు, కూటమి కార్యకర్తల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆ తర్వాత నగరంలోని 86 వార్డుల కార్పొరేటర్ల ప్రమాణస్వీకారోత్సవం జరిగింది. విజయవాడ నగర ప్రథమ పౌరుడిగా వంగవీటి ప్రమాణం చేయడంతో ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడ నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ గా 12వ వార్డు సభ్యులు చెన్నుపాటి కాంతిశ్రీ - మిగతా 2 లో

రాబోయే రోజుల్లో డేటా ఆధారిత

నిర్ణయాలే కీలకం

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్టీజీఎస్ సమీక్ష
- వైద్యం వ్యవసాయ రంగాల్లో ఏఐ వినియోగానికి సీఎం ఆదేశం
- ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం ఉండకూడదని స్పష్టీకరణ
- డేటా ఆధారిత నిర్ణయాలతోనే పాలనలో మెరుగైన ఫలితాలు అని వెల్లడి
- ఉద్యోగుల పనితీరు పెంపునకు ప్రత్యేక శిక్షణ



తొలివార్త,అమరావతి, నవంబర్ 23 : వైద్యారోగ్యం నుంచి వ్యవసాయం వరకు అన్ని కీలక రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికతను విస్తృతంగా వినియోగించుకుని పాలనలో మెరుగైన ఫలితాలు సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అమరావతిలో రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీఎస్)పై వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. - మిగతా 2 లో

సంపాదకీయం

ముగ్గురి ముచ్చట్లు...!

మూడు అతిపెద్ద అణ్వాయుధ దేశాల అధినేతలు ఒకే వేదికమీదకు రావడం, ఎదురెదురుగా కూర్చొని గంటన్నరకు పైగా మాట్లాడుకోవడం ఒక వింత. రెండో ప్రపంచయుద్ధం తరువాత అమెరికా, రష్యా, చైనా అధినేతల తొలి త్రైపాక్షిక భేటీ ఇది. ఉక్రెయిన్ యుద్ధం, ఇరాన్ సంక్షోభం, ఎడతెరిపి లేకుండా సాగుతున్న వాణిజ్య యుద్ధాల కాలంలో ఈ అగ్రరాజ్యాధినేతల మధ్య నేరుగా సంభాషణ జరగడం ఒక కీలక ఘట్టం. ప్రపంచాధిపత్యం కోసం పోటీపడుతున్న రెండు ఆర్థికశక్తుల నుంచి పరస్పర సహకారం, ఇచ్చిపుచ్చుకోవడం వంటి మాటలు రావడం విసాసొంపుగా ఉంటుంది. నాలుగు అంశాల 'శాంతి ప్రకటన' తాత్కాలికంగానైనా ఓదార్పునిస్తుంది.ఈ మువ్వురి భేటీని 'యాల్టా 2.0' అన్నారు కొందరు. ఆర్భాటం ఎక్కువ, ఫలితం తక్కువ అని పెదవి విరిచారు మరికొందరు. రష్యా, చైనా అధ్యక్షులతో అమీతుమీ తేల్చుకోవాల్సిన అంశాలు చాలా ఉన్నా, ట్రంప్ లక్ష్యం అది కాదు కాబట్టే ఈ భేటీ అంత ఘనంగా, సవ్యంగా సాగిపోయిందన్నవారూ ఉన్నారు. మధ్యంతర ఎన్నికల్లో ఎదురుదెబ్బతిని, ఇంట ఓడిన ఆయన రచ్చ గెలవాలనుకోవడం సహజం. మూడురోజుల ఆసియా పర్యటన, అందులో రెండు సదస్సులు, ఈ త్రైపాక్షిక భేటీ ఆయనకు ఉపశమనం కలిగిస్తాయి. జిన్‌పింగ్ ఆదరణ, ఆ హడావుడి, అట్టహాసం, వేలాదిమంది ఘనస్వాగతం తన పర్యటన విజయవంతమైందని చెప్పడానికి నిదర్శనాలన్నారాయన వెనక్కు తిరిగి వెడుతూ. ఇంతకు మించి ఆయన కోరుకున్నది ఏమీ లేదు. జిన్‌పింగ్‌ను ఆలింగనం చేసుకోవడం, పుతిన్‌ను క్లోజ్‌ఫ్రెండ్ అనడం అమెరికా రాజకీయ విశ్లేషకులకు మాత్రం ఆగ్రహం కలిగించింది. భౌగోళిక రాజకీయ ప్రత్యర్థులను ఇలా ఆకాశానికి ఎత్తేయడం, ఒక ప్రపంచవేదికమీద రష్యాను అమెరికాతో సమానం చేయడం విమర్శలకు తావిస్తోంది. మధ్యంతర ఎన్నికల్లో ఓడిన అమెరికా గతకాలపు అధ్యక్షులు కూడా ఇలా విదేశీపర్యటనలు చేసినవారే. అయితే, వ్యక్తిగతంగా కానీ, దేశానికి కానీ ఎక్కువకాలం ఆ ప్రయోజనాలు నిలబడలేదని కొందరు గుర్తుచేస్తున్నారు.ఈ భేటీ వెనుక ఎవరి ప్రయోజనాలు వారివి. అమెరికా, రష్యా అధినేతలను పిలిచి, వారి మధ్య నిలబడి, ప్రపంచ రాజకీయాలకు తానే కేంద్రబిందువు అనిపించుకున్నారు జిన్‌పింగ్. అమెరికాతో ఘర్షణపడకుండా చైనా విస్తరణ, ఆధిపత్యం కొనసాగితే చాలు ఆయనకు. పాశ్చాత్యదేశాలన్నీ తనను ఒంటరి చేసినా, ఈ ఇద్దరితో సమానంగా గౌరవాన్ని అందుకుంటూ, రష్యా ఇప్పటికీ ఎప్పటికీ అగ్రరాజ్యమేనన్న గుర్తింపు పుతిన్‌కు దక్కింది. అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు పరిధిని కట్టడి చేయాలన్న అంశాన్ని ఉమ్మడి ప్రకటనలో చేర్చడం ఆయనకు మరింత ఓదార్పును ఇచ్చింది. ఇజ్రాయెల్ మాజీ ప్రధాని నెతన్యాహూకు కూడా ఈ హేగ్ కోర్టు అరెస్టు వారెంట్ జారీచేసింది కనుక ట్రంప్‌కు కూడా అదంటే ఎలాగూ గిట్టదు. ప్రపంచదేశాల ప్రయోజనాలు, చమురు ధరల స్థిరత్వం పేరిట చేసిన నిర్ణయాలు, ప్రమాణాలూ రష్యాకే అధికంగా ఉపకరిస్తాయి కనుక పుతిన్‌కు ఇక అడ్డంకులు లేనట్టే. రష్యా చమురు కేంద్రాలను లక్ష్యంగా చేసుకుంటున్న ఉక్రెయిన్‌కు ఇంధన భద్రత అన్నమాట ఒక హెచ్చరిక.ఐదేళ్ళుగా సాగుతున్న ఉక్రెయిన్ యుద్ధం, ఏడాదికి చేరువవుతున్న ఇరాన్ యుద్ధం ఇటువంటి భేటీల తరువాత ముగిసిపోతాయన్న భ్రమ ఎవరికీ లేదు.

13 కార్పొరేషన్లలో కొలువుదీరిన కొత్త పాలకవర్గాలు

మొదటిపేజీ తరువాయి - ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డిప్యూటీ మేయర్ ఎన్నికకు కావాల్సిన కోరం ఉండటంతో కార్యక్రమాన్ని కొనసాగించిన ప్రిసైడింగ్ అధికారి ఉదయం 10 గంటల వరకూ డిప్యూటీ మేయర్ స్థానానికి కేవలం ఒకే అభ్యర్థిత్వం ఉన్నట్లు ప్రకటించారు. మేయర్, కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారం అనంతరం డిప్యూటీ స్పీకర్ ఎన్నిక కార్యక్రమాన్ని చేపట్టగా కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు చెన్నుపాటి కాంతిశ్రీ అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించగా 4వ డివిజన్ కార్పొరేటర్ దేవానంద్ కాంతిశ్రీ అభ్యర్థిత్వాన్ని బలపరిచారు. దీంతో చెన్నుపాటి కాంతిశ్రీ డిప్యూటీ మేయర్ గా ఎన్నికైనట్లు ప్రిసైడింగ్ అధికారి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా ప్రకటించి ఆమెకు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.

2. విజయనగరం నగరపాలక సంస్థ నూతన మేయర్‌గా అవనాపు భార్గవి, డిప్యూటీ మేయర్‌గా ప్రసాదుల రజని బాధ్యతలు స్వీకరించారు. ప్రమాణ స్వీకారానికి ముందు మేయర్ భార్గవి, ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, కార్పొరేటర్లతో కలిసి టీడీపీ కార్యాలయం నుంచి భారీ ర్యాలీగా వీఎంసీ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం ఎన్నికల పరిశీలకులు తేజ్ భరత్ పర్యవేక్షణలో జరిగిన ప్రత్యేక సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి నూతన పాలకవర్గంతో ప్రమాణం చేయించారు. అనంతరం 25వ వార్డు టీడీపీ కార్పొరేటర్ ప్రసాదుల రజని డిప్యూటీ మేయర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కలెక్టర్ ప్రకటించారు.

3. ఏలూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ కొలువుదిరింది. 62 మంది కార్పొరేటర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఏలూరు నగరపాలక సంస్థ మేయర్ రెడ్డి అప్పలనాయుడు మేయర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. ఏలూరు జిల్లా కలెక్టర్ మేయర్, కార్పొరేటర్ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. మేయర్‌గా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం రెడ్డి అప్పలనాయుడును కార్పొరేటర్లు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య ఘనంగా సన్మానించారు.

4. మచిలీపట్నం మేయర్, కార్పొరేటర్ల ఎన్నిక అట్టహాసంగా జరిగింది. మచిలీపట్నం కార్పొరేషన్ సమావేశ భవనంలో నగరపాలక సంస్థ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరేట్ డీకే బాలాజీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తొలుత, మేయర్ అబ్దుల్ అబీదా ప్రమాణ స్వీకారం చేసింది. అనంతరం వరుస క్రమంలో 60మంది కార్పొరేటర్లు చేత ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ప్రక్రియ ముగిసిన అనంతరం, కొట్టె వెంకటరావుని డిప్యూటీ మేయర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

5. గుంటూరు మేయర్‌గా కోవెలమూడి లక్ష్మీఅపర్ణ ప్రమాణ స్వీకారం చేశారు. డిప్యూటీ మేయర్‌గా యర్రంశెట్టి రాజేశ్ ఏకగ్రీవ ఎన్నికయ్యారు. అనంతరం లక్ష్మీఅపర్ణ, రాజేశ్‌తో పాటు కార్పొరేటర్లతో కలెక్టర్ సాయికాంత్ వర్మ ప్రమాణం చేయించారు.

6. ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్‌పై తెలుగుదేశం పార్టీ జెండా ఎగిరింది. మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను ఆ పార్టీ కైవసం చేసుకుంది. మేయర్‌గా నల్లమల్లి శ్రీశిల్ప ప్రత్యర్థిపై భారీ మెజారిటీతో విజయం సాధించి ప్రమాణ స్వీకారం చేశారు. డిప్యూటీ మేయర్‌గా చావలి చార్వాక ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. మొత్తం 62 డివిజన్లున్న ఒంగోలు కార్పొరేషన్‌లో తొలిసారిగా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన 24 ఏళ్ల చార్వాక డిప్యూటీ మేయర్‌గా ఎన్నికవడం విశేషం. చిన్న వయసులోనే కీలక బాధ్యతలు చేపట్టిన ఆమె విజయం యువత రాజకీయాల వైపు అడుగులు వేసేందుకు స్ఫూర్తిగా నిలవనుంది.

7. నెల్లూరు నగర పాలక సంస్థ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. మేయర్‌గా ఎన్నికైన రూప్ కుమార్ యాదవ్‌తోపాటు నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లతో ప్రిసైడింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రమాణ స్వీకారం చేయించారు. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిలు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం అనంతం డిప్యూటీ మేయర్ ఎన్నిక నిర్వహించగా బీజేపీకి చెందిన 60వ డివిజన్ కార్పొరేటర్ రఘునాథరాజు ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రమాణ స్వీకార అనంతరం మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు రూప్ కూమార్‌ను మేయర్ సీటులో కూర్చోపెట్టారు. అందరి సహకారంతో నెల్లూరులో అభివృద్ధి చేస్తామని వారు ప్రకటించారు.

8. తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ గా మన్నెం శ్రీనివాసప్రసాద్ ప్రమాణ స్వీకారం చేశారు. తిరుపతి ఎస్వీయూ శ్రీనివాస ఆడిటోరియంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ మేరకు 66 డివిజన్లకు సంబంధించిన కార్పొరేటర్లు, మేయర్ అభ్యర్థి శ్రీనివాసప్రసాద్‌తో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేశ్వర్ ప్రమాణ స్వీకారం చేయించారు.

9. చిత్తూరు మేయర్‌గా కఠారి హేమలత డిప్యూటీ మేయర్‌గా గోపీనాథ్ బాధ్యతలు స్వకరించారు. వారిద్దరితో అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు.

10. వైఎస్సార్ కడప నగరపాలక సంస్థ మేయర్‌గా సువర్ణ ప్రమాణస్వీకారం చేశారు. కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ మేయర్ సహా కార్పొరేటర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. డిప్యూటీ మేయర్‌గా టీడీపీ కార్పొరేటర్ మన్సూర్ ఆలీఖాన్ ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో కడప, కమలాపురం ఎమ్మెల్యేలు మాధవిరెడ్డి, పుత్తా కృష్ణచైతన్యరెడ్డి సహా టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

11. కర్నూలు నగరపాలక సంస్థ నూతన పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి ఆధ్వర్యంలో నిర్వహించారు. కర్నూలు మేయర్ బొల్లెద్దుల ప్రత్యూష తొలుత ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం కార్పొరేటర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆ తర్వాత డిప్యూటీ మేయర్‌గా బీజేపీ కార్పొరేటర్ అంబలి కాశీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్ పాల్గొన్నారు.

12. అనంతపురం కార్పొరేషన్‌లో 62 డివిజన్ల నుంచి గెలుపొందిన కార్పొరేటర్లు, నగర మేయర్‌గా రమేశ్‌బాబు ప్రమాణం స్వీకారం చేసి పదవులు చేపట్టారు. ఈ మేరకు వారితో ఈ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఓ.ఆనంద్ ప్రమాణం చేయించారు. అనంతరం డిప్యూటీ మేయర్ ఎన్నిక కోసం టీడీపీ నుంచి టి. స్వాతి నామినేషన్ దాఖలు చేసి, బీ-ఫారం అందించారు. డిప్యూటీ మేయర్ పదవికి కార్పొరేటర్లు ఎవరూ నామినేషన్‌కు ముందుకు రాకపోవడంతో స్వాతిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఆనంద్ ప్రకటించారు. అనంతరం ఆమెతో డిప్యూటీ మేయర్‌గా ప్రమాణం చేయించారు.

13. మహా విశాఖ నగరపాలక సంస్థ (జీవీఎంసీ) మేయర్‌గా ముక్కా శ్రావణి ప్రమాణ స్వీకారంలో పాల్గొనలేదు. ఆమె తండ్రి ముత్యాలనాయుడు ఈ నెల 20న కన్నుమూశారు. శ్రావణి విజ్ఞప్తి మేరకు పాలకవర్గం ఏర్పాటైన మొదటి మూడు నెలల్లో లేదా మొదటి మూడు కౌన్సిల్ సమావేశాల్లో ఆమె మేయర్‌గా ప్రమాణ స్వీకారం చేయొచ్చని ఎస్ఈసీ ఉత్తర్వులిచ్చింది.దీంతో విశాఖ డిప్యూటి మేయర్‌గా పందిరి శివవెంకట ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేశారు. జనసేన నుంచి కార్పొరేటర్‌గా గెలిచిన ఆయణ్ని ఎంపీ శ్రీభరత్, విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ప్రతిపాదించారు. ఇందుకు సభ్యులు ఆమోదం తెలపడంతో శివవెంకట ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా కలెక్టర్ ప్రకటించారు. అంతకుముందు కార్పొరేటర్లందరితో జీవీఎంసీ ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఒకేసారి ప్రమాణ స్వీకారం చేయించారు.

రాబోయే రోజుల్లో డేటా ఆధారిత నిర్ణయాలే కీలకం

మొదటిపేజీ తరువాయి - ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఏఐ స్టాక్ సాయంతో ప్రభుత్వ సేవలను మరింత సులభతరం చేయడంతో పాటు, ఆయా శాఖల పనితీరును, ప్రభుత్వ ఆదాయాలను మెరుగుపర్చాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.పాలనా విభాగాల్లో రెవెన్యూ, లీగల్ ఏఐ స్టాక్ ద్వారా వివిధ అంశాలను విశ్లేషించి, అత్యుత్తమ ఫలితాలు రాబట్టేలా చర్యలు తీసుకుంటున్నామని సీఎం వివరించారు. రాబోయే రోజుల్లో డేటా ఆధారిత నిర్ణయాలు (డేటా డ్రివెన్ డెసిషన్ మేకింగ్) అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంటాయని స్పష్టం చేశారు. ప్రభుత్వ సమర్థ పనితీరుకు ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలే నిదర్శనమని గుర్తుచేశారు.ప్రభుత్వ శాఖలు ప్రజలకు అందించే వివిధ పౌర సేవలను మరింత సమర్థవంతంగా, వేగంగా చేరవేయడానికి తగిన కార్యాచరణ రూపొందించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉద్యోగుల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ సేవలపై ప్రజల్లో సంతృప్తికరమైన సానుకూల అభిప్రాయం ఏర్పడినప్పుడే సుపరిపాలన సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ ద్వారా ప్రజల నుంచి అందే అర్జీలు, ఫిర్యాదులను ఏమాత్రం జాప్యం లేకుండా వేగంగా పరిష్కరించాలని సీఎం అధికారులకు తేల్చిచెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార ప్రక్రియలో పర్యవేక్షణ లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దుకోవాలని, ప్రతి శాఖ కూడా తన పనితీరును నిరంతరం సమీక్షించుకోవాలని ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ, మైనారిటీ సంక్షేమ, ఆర్థిక, పురపాలక, ఇంధన శాఖల ఉన్నతాధికారులు మరియు ఆర్టీజీఎస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

బుల్లెట్ రైలు ట్రయల్ రన్ కు ముహూర్తం ఫిక్స్

మొదటిపేజీ తరువాయి - అవుతుందని మంత్రి వివరించారు.ప్రారంభ దశలో నిర్వహించే ట్రయల్స్ కోసం ప్రత్యేకంగా 'బి-28' రైలును వినియోగించనున్నారు. ఈ రైలు గరిష్ఠంగా గంటకు 280 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా డిజైన్ చేశారు.సాధారణంగా గంటకు 240 కిలోమీటర్ల కంటే ఎక్కువ వేగంతో వెళ్లే రైళ్లను హైస్పీడ్ కేటగిరీగా పరిగణిస్తారు. వీటికి అత్యున్నత ఇంజనీరింగ్, కఠినమైన నిర్మాణ ప్రమాణాలు తప్పనిసరి. ఇంతటి అమిత వేగంతో దూసుకెళ్లే సమయంలో ఉత్పన్నమయ్యే గాలి పీడనాన్ని రైలు బోగీలు, ట్రాక్ మౌలిక వసతులు తట్టుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో బి-28 రైలు ఇప్పటికే క్లిష్టమైన 'స్క్వీజ్ టెస్ట్'ను విజయవంతంగా అధిగమించిందని మంత్రి చెప్పారు. సాధారణ పరిస్థితుల కంటే రెండు రెట్ల వాతావరణ పీడనాన్ని సైతం తట్టుకునే సామర్థ్యాన్ని ఈ రైలు నిరూపించుకుందని ఆయన తెలిపారు.మరోవైపు మహారాష్ట్ర పరిధిలోని పనులు కూడా వేగంగా పురోగతి సాధిస్తున్నాయని, ముఖ్యంగా సముద్రగర్భ సొరంగం (అండర్‌సీ టన్నెల్) నిర్మాణం శరవేగంగా జరుగుతోందని మంత్రి వెల్లడించారు. మొత్తం 508 కిలోమీటర్ల నిడివితో నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్టు ద్వారా దేశ ఆర్థిక కేంద్రాలైన ముంబై, అహ్మదాబాద్ నగరాల మధ్య ప్రయాణ సమయం భారీగా తగ్గనుంది. బుల్లెట్ రైలు ప్రాజెక్టు ఇక కేవలం ఆలోచనలకే పరిమితం కాదని, క్షేత్రస్థాయిలో నిర్మాణాలు పూర్తి చేసుకుంటూ పట్టాలెక్కే దిశగా వేగంగా అడుగులు వేస్తోందని మంత్రి స్పష్టం చేశారు.

పాకిస్థాన్‌లో తీవ్ర గ్యాస్ సంక్షోభం

మొదటిపేజీ తరువాయి - పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ ఆధీనంలోని సుయ్ గ్యాస్ (పైప్‌లైన్ గ్యాస్) సరఫరాలో భారీ కోతలు విధించడంతో వంట చేసుకోవడానికి కూడా ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. దీనికి తోడు ద్రవ్యోల్బణం, ప్రత్యామ్నాయ ఇంధనమైన లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ (ఎల్పీజీ) ధరలు ఆకాశాన్నంటడం వారిని మరింత కుంగదీస్తోంది.'ది ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్' కథనం ప్రకారం.. ఖైబర్ పఖ్తుంఖ్వాలో గ్యాస్ కొరత తీవ్ర స్థాయికి చేరింది. ఇళ్లలో గ్యాస్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఎల్పీజీ సిలిండర్ల వాడకం ప్రారంభించారు. దీంతో ఒక్కసారిగా డిమాండ్ పెరిగి, కిలో ఎల్పీజీ ధర 380 పాకిస్థానీ రూపాయల నుంచి 600 రూపాయలకు చేరింది. గ్రామీణ ప్రాంతాల్లో ఈ ధర 620 రూపాయల వరకు పలుకుతోంది. మరోవైపు, సీఎన్‌జీ కోసం పెషావర్‌లోని బంకుల వద్ద వాహనాలు బారులు తీరుతున్నాయి. సీఎన్‌జీ దొరక్క ఆటో రిక్షా డ్రైవర్లు కూడా ఎల్పీజీ వాడటం మొదలుపెట్టడంతో డిమాండ్, ధరలు మరింత పెరుగుతున్నాయి.ఈ గ్యాస్ కష్టాలు కేవలం ఖైబర్ పఖ్తుంఖ్వాకే పరిమితం కాలేదు. ఇస్లామాబాద్, రావల్పిండి వంటి నగరాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. 'ఆయిల్ అండ్ గ్యాస్ రెగ్యులేటరీ అథారిటీ' (ఓజీఆర్ఏ) కిలో ఎల్పీజీ ధరను 279 రూపాయలుగా నిర్ణయించినప్పటికీ, డీలర్లు 600 రూపాయలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. గ్యాస్ కొరత, ధరల పెరుగుదలతో చాలా కుటుంబాలు వంట కోసం కట్టెలు, బొగ్గును ఆశ్రయిస్తున్నాయని 'డాన్' పత్రిక వెల్లడించింది."రోజుకు కేవలం ఆరు గంటలు, అదీ ఉదయం 7 నుంచి 9, మధ్యాహ్నం 12 నుంచి 2, సాయంత్రం 6 నుంచి 9 గంటల వరకు మాత్రమే గ్యాస్ వస్తోంది" అని ఓ స్థానికుడు వాపోయాడు. పరిస్థితి మరింత దారుణంగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, గ్యాస్ సరఫరాను పునరుద్ధరించాలని, ఎల్పీజీ ధరలను నియంత్రించి, అధిక ధరలకు అమ్ముతున్న డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

వెస్ట్ బెంగాల్ పేరు పశ్చిమ్ బంగా!

మొదటిపేజీ తరువాయి - పశ్చిమ బెంగాల్ రాష్ట్రం పేరును మార్చేందుకు అక్కడి ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. రాష్ట్ర ఆంగ్ల నామమైన 'వెస్ట్ బెంగాల్' స్థానంలో బెంగాలీ పేరైన 'పశ్చిమ్ బంగా'ను అధికారికంగా ఖరారు చేసే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ మేరకు డిసెంబర్ 9న అసెంబ్లీలో అధికారిక తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్నట్లు ముఖ్యమంత్రి సువేందు అధికారి వెల్లడించారు.కోల్‌కతాలోని సచివాలయంలో జరిగిన కేబినెట్ భేటీ అనంతరం సీఎం వివరాలు వెల్లడించారు. "ఇకపై ఆంగ్లంలో కూడా రాష్ట్రాన్ని 'పశ్చిమ్ బంగా' అనే పిలుస్తారు. దీనికి సంబంధించిన తీర్మానాన్ని డిసెంబర్ 9న అసెంబ్లీలో ప్రవేశపెడతాం. సభ ఆమోదం పొందిన తర్వాత పార్లమెంటరీ, చట్టపరమైన ప్రక్రియల కోసం కేంద్ర ప్రభుత్వానికి పంపుతాం" అని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ పేరు మార్పు వెనుక బలమైన పాలనాపరమైన కారణం కూడా ఉంది. ప్రస్తుత పేరు ఆంగ్ల అక్షరమాల ప్రకారం 'బె' (బైవర్ దీవఅస్త్రుశ్రీ)తో ప్రారంభమవుతోంది. దీనివల్ల జాతీయ స్థాయి సమావేశాలు, ముఖ్యమంత్రుల సదస్సులలో బెంగాల్ ప్రతినిధులకు చివరి వరుసలో మాట్లాడే అవకాశం వస్తోంది. దీనివల్ల సమయం సరిపోక రాష్ట్ర వాణిని బలంగా వినిపించలేకపోతున్నారు. ఈ సమస్యను అధిగమించి, అల్ఫాబెటికల్ జాబితాలో ముందు వరుసలోకి వచ్చేలా 'ఏ'తో మొదలయ్యేలా 'పశ్చిమ బంగా' పేరును ఖరారు చేశారు. అసెంబ్లీలో తీర్మానం ఆమోదం పొందిన అనంతరం, రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్ సవరణ కోసం కేంద్ర ఆమోదానికి పంపనున్నారు.

విశాఖలో ఆసియాన్-ఇండియా సదస్సు

మొదటిపేజీ తరువాయి - ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సముద్ర వాణిజ్యం, పారిశ్రామిక రంగానికి ప్రధాన గేట్‌వేగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. విశాఖపట్నంలో ఇండియా ఫౌండేషన్, కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ సంయుక్తంగా నిర్వహించిన 'ఆసియాన్-ఇండియా మారిటైమ్ సదస్సు'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సముద్ర మార్గాల అనుసంధానత, సాంకేతికత, క్లీన్ ఎనర్జీ, నైపుణ్యాభివృద్ధి వంటి రంగాల్లో ఆగ్నేయాసియా దేశాలతో ఆంధ్రప్రదేశ్ బలమైన, దీర్ఘకాలిక భాగస్వామ్యాన్ని కోరుకుంటోందని ఆయన తెలిపారు.విశాఖపట్నానికి గొప్ప సముద్ర చరిత్ర ఉందని, ఈ నగరం తూర్పు నౌకా దళానికి (ఈస్టర్న్ నేవల్ కమాండ్) ప్రధాన కేంద్రంగా ఉండటంతో పాటు శరవేగంగా ఐటీ, వాణిజ్య కేంద్రంగా ఎదుగుతోందని లోకేశ్ పేర్కొన్నారు. దేశంలోనే రెండో అతిపెద్ద తీరప్రాంతం (దాదాపు 1,053 కిలోమీటర్లు) కలిగిన ఆంధ్రప్రదేశ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో అంతర్జాతీయ స్థాయి లాజిస్టిక్స్, ఇండస్ట్రియల్ హబ్‌గా మార్చేందుకు పటిష్ఠమైన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. గత ఆర్థిక సంవత్సరంలో విశాఖపట్నం పోర్టు 91.17 మిలియన్ టన్నుల కార్గోను నిర్వహించి దాదాపు 10 శాతం వృద్ధితో సరికొత్త రికార్డు సృష్టించిందని ఆయన గుర్తుచేశారు.రాష్ట్రంలో సముద్ర రవాణా మౌలిక వసతులను బలోపేతం చేసేందుకు రామాయపట్నం, మూలపేట, మచిలీపట్నం, కాకినాడలలో నాలుగు కొత్త పోర్టుల నిర్మాణం వేగంగా జరుగుతోందని లోకేశ్ తెలిపారు. ఈ పోర్టులు ఏపీతో పాటు పొరుగు రాష్ట్రాల పారిశ్రామిక అవసరాలకు ఎంతో దోహదపడతాయని అన్నారు. అలాగే తిరుపతి జిల్లా దుగరాజపట్నంలో దాదాపు రూ. 30,000 కోట్ల భారీ పెట్టుబడితో ప్రధాన షిప్‌బిల్డింగ్ (నౌకా నిర్మాణ) క్లస్టర్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినట్లు వెల్లడించారు. ఇటీవల కాలంలోనే విశాఖ కేంద్రంగా పోర్టుల విస్తరణ, లాజిస్టిక్స్, ప్రత్యేక టెర్మినల్స్, షిప్ రిపేరింగ్ రంగాల్లో రూ. 7,500 కోట్ల విలువైన అవగాహన ఒప్పందాలు (వీశీఖం) కుదిరాయని తెలిపారు. పోర్టులను పరిశ్రమలతో అనుసంధానించడం, తద్వారా ఆ పరిశ్రమల ఉత్పత్తులను గ్లోబల్ మార్కెట్లకు చేర్చడమే తమ వ్యూహమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ విధానాలను లోకేశ్ ప్రస్తావించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం బ్లూ ఎకానమీకి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని కొనియాడారు. సాగరమాల, మారిటైమ్ ఇండియా విజన్ 2030, మారిటైమ్ అమృత్ కాల్ విజన్ 2047 వంటి బృహత్తర కార్యక్రమాలు దేశ ప్రగతికి బాటలు వేస్తున్నాయని చెప్పారు. నౌకా నిర్మాణ రంగాన్ని బలోపేతం చేసేందుకు కేంద్ర కేబినెట్ రూ. 25,000 కోట్ల డెవలప్‌మెంట్ ఫండ్‌తో కలిపి మొత్తం రూ. 70,000 కోట్ల భారీ ప్యాకేజీని ఆమోదించిందని గుర్తుచేశారు. దేశీయ వాణిజ్యంలో 95 శాతం సరుకు రవాణా సముద్ర మార్గం ద్వారానే జరుగుతున్నందున, అత్యాధునిక పోర్టుల నిర్మాణం ద్వారా వ్యాపార, పారిశ్రామిక రంగాలకు, ముఖ్యంగా యువత ఉపాధికి విస్తృత అవకాశాలు లభిస్తాయని లోకేశ్ స్పష్టం చేశారు.

నేపాల్ అభివృద్ధికి రూ.24 వేల కోట్ల ఆర్థిక సాయం

మొదటిపేజీ తరువాయి - హైదరాబాద్ హౌజ్‌లో ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. భారత్- నేపాల్ భాగస్వామ్యంతో చేపట్టే అనేక ప్రాజెక్టులపై ఇరుదేశాల నేతలు చర్చించారు. రైలు, రోడ్డు కనెక్టివిటీ వంటి ప్రాజెక్టులకు సంబంధించి పలు ఒప్పందాలు చేసుకున్నట్లు భేటీ తర్వాత మోదీ, బాలేంద్ర సంయుక్తంగా ప్రకటించారు.నేపాల్‌లో స్టార్టప్ ఇంక్యుబేటర్, ఐఐటీ హబ్ ఏర్పాటు చేస్తామన్న మోదీ ఝాపా ప్రాంతంలో గ్రీన్ ఆయిల్ స్టోరేజ్ టెర్మినల్ నిర్మిస్తామని తెలిపారు. మోతిహరీ పైప్‌లైన్ ప్రాజెక్టు సహా బన్బాసా ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్ట్ ఏర్పాటుకు నేపాల్‌తో ఒప్పందం చేసుకున్నట్లు వెల్లడించారు. మహాకాళి నదిపై మోటరబుల్ వంతెన నిర్మించేందుకు ప్రణాళిక చేస్తున్నట్లు మోదీ వివరించారు. అనంతరం ఉత్తర్‌ప్రదేశ్‌కు వెళ్లిన ఇరుదేశాల ప్

గోపరాజుపల్లిలో బీఆర్ఎస్‌కు ఎదురుదెబ్బ

కాంగ్రెస్‌లో చేరిన గ్రామ శాఖ అధ్యక్షుడు పోలేపల్లి రమేష్

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిక



వలిగొండ, నవంబర్ 23 (తొలి వార్త) యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోపరాజుపల్లి గ్రామంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పోలేపల్లి రమేష్ బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పోలేపల్లి రమేష్‌కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు రమేష్ ఈ సందర్భంగా వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గుర్తింపు, గౌరవం ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. గోపరాజుపల్లి గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా పనిచేసిన నాయకుడు కాంగ్రెస్‌లో చేరడం స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

డిసెంబర్ 7వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పటల్ కార్మికులు సమ్మె సైరన్

జిల్లా అధ్యక్షులు సిద్దెల తిరుమలరావు

భద్రాద్రి జిల్లా నవంబర్ 23(తొలి వార్త) మణుగూరు పట్టణ కేంద్రంలోని ఏరియా 100 పడకల హాస్పిటల్ మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ ఎం రామకృష్ణ కి ఎస్వీఎస్, మెడికల్ మరియు హెల్త్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ తరపున సమ్మె నోటీసు ఇవ్వడం జరిగినది. ఎస్ పి ఎస్, అసోసియేషన్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు కుర్రి సైదయ్య ప్రధాన కార్యదర్శి చిన్న బొస్కా నరేష్ ఉపాధ్యక్షులు మాతంగి అనిల్ కుమార్ కోశాధికారి పత్తిపాటి శ్రీనివాస్ సహాయ కార్యదర్శి ఉబ్బ రమ్మక్కఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రి నందు పనిచేస్తున్న సుమారు 20,000 మంది శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ బెడ్ సైడు కార్మికులు చాలీచాలని జీతాలతో ఎన్నో ఇబ్బందులు గురి అవుతూ ప్రాణాలు సైతం పోగొట్టుకున్న సందర్భాలు ఉన్నాయి,అని, తెలియపరిచారు. 2022లో జీవో నెంబర్ 60 ప్రకారం15600/- వేతనం ఉండగా రాష్ట్రంలో ఉన్న 400 పైగా ఉన్న ఏజెన్సీ కాంట్రాక్టర్లు కార్మికులకు ఈపీఎఫ్, ఈ ఎస్ ఐ కటింగ్ మినహాయింపుతో 12,093/- ఇవ్వవలసి అప్పటి గత ప్రభుత్వంలో ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ఆరోగ్య ఉన్నత అధికారులు



జీవో విడుదల చేసినారు. కానీ రాష్ట్రం లో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్లో కార్మికులకు అన్యాయం చేస్తూ 10,000/- 10,500/- 11,000/- 11,500/- మాత్రమే ఇస్తున్నారు అని ఆవేదన వ్యక్తపరిచినారు. కనీసం రెండు మూడు దశాబ్దాల నుండి ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు సరైన గుర్తింపు లేదు అని ప్రమాద బీమా లేదు అని ఈపీఎఫ్,ఈ ఎస్ ఐసరైన పద్ధతుల కట్టడం లేదు అని ఇంతవరకు ఏ కార్మికులకు కూడా ఈఎస్ఐ, కార్డులు ఇవ్వలేదు అని. మండిపడినారు.ఇప్పటివరకు సుమారుగా ఎస్పిఎస్, అసోసియేషన్ రాష్ట్ర కమిటీ తరపునుండి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహం మరియు వైద్య విభాగం డిఎంఈ,అధికారులు డాక్టర్ నరేందర్ డాక్టర్ వాణి వైద్య విభాగం ప్రిన్సిపాల్ సెక్రెటరీ క్రిస్టినీయాను అనేకమార్లు కలిసి జరుగుతున్న అన్యాయంల గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగినది.జూన్ 25వ తారీఖున సెప్టెంబర్ 28 తారీకులలో రాష్ట్రవ్యాప్తంగా నలుమూలల నుండి పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొని డిఎంఈ కార్యాలయం ముట్టడి సంఘటన జరిగినాయి అయినా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఉన్నంత అధికారులు ఎవరూ కూడా పట్టించుకునే పరిస్థితి లేదు అని ఆవేదన వ్యక్తపరిచినారు.అందుకనే తెలంగాణ రాష్ట్రం లో ఉన్న అన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుండి మొదలుపెట్టి జి జి హెచ్ మరియు ప్రభుత్వ మెడికల్ కాలేజీ లలో పనిచేస్తున్న కార్మికులు డిసెంబర్ ఏడో తారీఖు నుండి సమ్మెలో పాల్గొనాలని అక్టోబర్ నెల 24 వ తారీఖున అకాడమీ, డీఎంఈ డాక్టర్ రమాదేవికి,సమ్మె నోటీసు ఇవ్వడం జరిగినది.దానికి అనుకూలంగా అన్ని జిల్లాలలో ఉన్న ప్రభుత్వ ఆస్పటల్ సూపరెండెంట్లు కి,అన్ని జిల్లా కలెక్టర్ లకుఅన్ని జిల్లాలలో డిసిహెచ్ఎస్ లకు ఆయా జిల్లాల కమిటీల ద్వారా సమ్మె నోటీసు ఇవ్వాలి అని పిలుపునిచ్చినారు దానిలో భాగంగా సోమవారం మణుగూరు ఏరియా వంద పడకల హాస్పిటల్ మెడికల్ సూపరెంట్ డాక్టర్ ఎం రామకృష్ణ కి,ఎస్పీఎస్, జిల్లా కమిటీ అధ్వర్యంలో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో చెన్నం వీరస్వామి కొండేటి స్వాతి నాగలక్ష్మి అనూష ఝాన్సీ భద్రమ్మ రాణి మనీ ప్రమీల విజయలక్ష్మి రమణ సుశీల మంగ వినోద్, హాస్పిటల్ సిబ్బంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ఎన్రోల్మెంట్ కార్యక్రమం

ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే

ప్రభుత్వ లక్ష్యం సర్పంచ్ తాటి వాణి

నవంబర్ 23 (తొలివార్త) :కృష్ణసాగర్: పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారి ఆదేశాలు, మార్గదర్శకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా -- ప్రతి కుటుంబానికి ఒక భరోసా" పథకం ఎన్రోల్మెంట్ కార్యక్రమాన్ని బూర్గంపాడు మండలం కృష్ణసాగర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కృష్ణసాగర్ గ్రామ సర్పంచ్ తాటి వాణి గారు ప్రారంభించి, అర్హులైన కుటుంబాల వివరాల నమోదు ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తాటి వాణి గారు మాట్లాడుతూ, పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారి ఆదేశాల మేరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని



తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించాలనే గొప్ప సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రతి కుటుంబానికి ఎంతో భరోసానిస్తుందని పేర్కొన్నారు. అనుకోని ప్రమాదాలు, అకాల మరణాలు సంభవించినప్పుడు కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా ఆదుకోవడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. గ్రామంలోని అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకంలో నమోదు చేసుకుని ప్రభుత్వ భరోసాను పొందాలని ఆమె పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారి నాయకత్వంలో



ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి గడపకు చేరవేస్తూ గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తున్నామని సర్పంచ్ తాటి వాణి గారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూక్య మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు బోడ దివ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దారా రాము, కృష్ణసాగర్ గ్రామపంచాయతీ గ్రామ అధ్యక్షుడు గుర్రం రాము, మండల కమిటీ సభ్యుడు పోడియం సాంబశివరావు, పాలకవర్గ సభ్యుడు పదం రాజు, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎం. నాగిరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చర్ల లో అండర్17 బాలుర

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభించిన

ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్





భద్రాద్రి జిల్లా నవంబర్ 23(తొలి వార్త) చర్ల మండల కేంద్రంలోని పోలీస్ గ్రౌండ్స్‌లో తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్-17 బాలుర రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, పాల్గొన్నారు.క్రీడాకారులను పరిచయం చేసుకొని, పోటీలను ప్రారంభించి, క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రీడలతో యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల పెంపొందుతాయని.. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని ఎస్పీ రోహిత్ రాజ్ ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలు నవంబర్ 23 నుంచి 25 వరకు మూడు రోజుల పాటు జరగనున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకునేలా ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. క్రీడాభివృద్ధికి ప్రోత్సాహం - యువతలో క్రీడాస్ఫూర్తికి నూతనోత్సాహం అందిస్తుందిని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు తెలిపారు.ఈ కార్యక్రమంలోభద్రాచలం డి.ఎస్.పి అరుణ్ కుమార్, సి ఐ, ఎస్ఐ,లు, పోలీస్ సిబ్బంది, మరియు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాఠశాల విద్యార్థులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వివాహ రిసెప్షన్ వేడుకకు

హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన

భద్రాద్రి జిల్లా బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు



భద్రాద్రి జిల్లా నవంబర్ 23 (తొలి వార్త) అశ్వాపురం మండల కేంద్రంలో తుళ్లూరి ఫంక్షన్ హాల్ నందు గొల్లగూడెం వాస్తవ్యులైన బొల్లు శ్రీను-కృష్ణవేణి దంపతుల ప్రథమ కుమారుడు బొల్లు భార్గవ్ సాయిబిదివ్యజ్యోతి ల, వివాహ రిసెప్షన్,కార్యక్రమం, సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపిన...భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ అధ్యక్షుడు పినపాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, ఈ సందర్భంగా ఆయన నూతన దంపతుల వైవాహిక,జీవితం నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో అన్యోన్యతతో,దాంపత్య జీవితం కొనసాగాలని మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్,మాజీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,సీనియర్ నాయకులు,దైదా, నారాయణరెడ్డి ,మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,గొల్లగూడెం ఉప సర్పంచ్ బొల్లినేని గణేష్, మండల యువజన నాయకులు గద్దల రామకృష్ణ,ఉప సర్పంచ్ చల్లా రాజేష్,నజీర్ సోను గజ్జి లోహిత్ యాదవ్,బిఆర్ఎస్ పార్టీ, నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతి కుటుంబానికి

ఒక భరోసా ఇందిరమ్మ కుటుంబ 5 లక్షలు జీవిత బీమా


సారపాక సర్పంచ్ గూగులోత్ కిషోర్ శివరాం నాయక్



భద్రాద్రి జిల్లా నవంబర్ 23 (తొలి వార్త) బూర్గంపాడు మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా" ((ప్రతి కుటుంబానికి ఒక భరోసా) పథకం ఎన్రోల్మెంట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గూగులోత్ కిషోర్ శివరాం నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించాలనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ బీమా పథకాన్ని తీసుకువచ్చిందని పేర్కొన్నారు. అనుకోని ప్రమాదాలు లేదా అకాల మరణాలు సంభవించినప్పుడు ఆ కుటుంబాలు రోడ్డున పడకుండా ఈ బీమా పథకం అండగా నిలుస్తుందని తెలిపారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ కుటుంబ వివరాలను నమోదు (ఎన్రోల్మెంట్) చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి గడపకు చేర్చడమే తమ లక్ష్యమని సర్పంచ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం పి వో, గ్రామ ప్రజలు తదితరులు, పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు ప్రజావాణి..లో వినతి పత్రాలు స్వీకరణలో

మండల ఎంపీడీవో ముత్యాలరావు డిప్యూటీ తహసిల్దార్ సమ్మయ్య



భద్రాద్రి జిల్లా నవంబర్ 23(తొలి వార్త) అశ్వాపురం మండల పరిషత్ కార్యాలయం నందు రైతు వేదికలో సోమవారం మండల ఎంపీడీవో ముత్యాలరావు ప్రజల నుంచి పలు సమస్యలపై వినతులు స్వీకరిస్తున్నారు. గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన అభ్యర్థనలు, గ్రామీణ మౌలిక సదుపాయాలు, వ్యక్తిగత సమస్యలు తదితర అంశాలపై ప్రజలు ప్రజావాణి ద్వారా అధికారులకు తమ సమస్యలను,తెలియజేయవచ్చు. సంబంధిత శాఖల పరిధిలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. అని తెలుపుతూ,ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు వెనుకాడకుండా ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని, ఎంపీడీవో ముత్యాలరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వినతులు అందజేసేటప్పుడు సమస్యకు సంబంధించిన వివరాలు, అవసరమైన పత్రాలు జతచేస్తే పరిష్కార ప్రక్రియకు మరింత దోహదపడుతుందని మండల డిప్యూటీ తహసిల్దార్ సమ్మయ్య సూచించారు.ప్రజల సమస్యలను వినడం.. వాటికి పరిష్కార మార్గాలను అన్వేషించడం.. ప్రభుత్వ పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడం.. ప్రజావాణి కార్యక్రమం వెనుక ఉన్న ప్రధాన లక్ష్యం.అని ఎంపీడీవో ముత్యాలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రెవెన్యూ కార్యాలయం సిబ్బంది, మండలంలోని గ్రామల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తాటిపల్లి సుధీర్ ను అభినందించిన

వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్.

పల్లిపాడు ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు.





కొనిజర్ల నవంబర్ 23 తొలి వార్త. పల్లిపాడు ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు తాటిపల్లి సుధీర్ కి యంగ్ లీడర్షిప్ అవార్డు వచ్చిన సందర్భంగా వైరా నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మరియు ఫ్రెండ్స్ యూత్ గౌరవ సలహాదారులు లావుడియా రాములు నాయక్ పల్లిపాడు గ్రామంలోని తాటిపల్లి సుధీర్ నివాసానికి వెళ్లే ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. సమాజానికి సుధీర్ చేస్తున్న సేవలు వెలకట్టలేనివని, తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కూడా ఎన్నో సేవా కార్యక్రమాలను తనని కూడా భాగస్వామ్యం చేశారని గుర్తు చేశారు. సుధీర్ కి ముందుగా ఇంకా ఎన్నో అవార్డ్స్ రావాలని ఇంకా ఉన్నత స్థాయికి చేరాలని రాములు నాయక్ ప్రశంసించారు. సుధీర్ కి ఎన్నో అవార్డులు వచ్చాయని ఇలాంటి వాళ్లు సమాజంలో ఉండటం ఎంతో అదృష్టం అని, సుధీర్ ను వారి తల్లిదండ్రులను కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏన్కూరు మండల మాజీ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సురేష్ ప్రభాకర్ నల్లబోతు లెనిన్ తాటిపల్లి హరినాథ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

సామాన్య ప్రజలపై రూ.5 నుండి 10 రూ. వరకు

ఫైనాన్స్ మాఫియా అధికారులు వారిపై చర్యలు తీసుకోవాలి

మాల మహానాడు జిల్లా కార్యదర్శి కాల్వ సంసోన్ డిమాండ్



భద్రాద్రి జిల్లా నవంబర్ 23 (తొలి వార్త) మణుగూరు అశ్వాపురం బూర్గంపాడు మండలలో ఫైనాన్స్ మాఫియా దారులు...? రోజు రోజుకు, పుట్టగొడుగుల్లా పుట్టకొస్తున్నారు. వడ్డీ వ్యాపారులు,నూటికి రూ.5 నుంచి రూ.10 వరకు, గ్రామీణ ప్రాంతాలలో కూలి పనులు చేసుకుంటున్న నిరుపేద కుటుంబాల వారి వద్ద గాని పట్టణ ప్రాంతాలలో మరియు చిరు వ్యాపారుల వద్ద అక్రమంగా,వడ్డీ వ్యాపారాలు చేస్తూ అక్రమంగా వడ్డీలు వసూళ్లు,చేస్తున్నారని, బాధితులు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న గాని బాధితులను అనేక విధాలుగా తీవ్ర ఒత్తిడికి గురి చేస్తూ వారి ఇండ్ల వద్ద సంబంధిత బాధితుల కుటుంబల పరువులను తీస్తున్నారని,మాల మహానాడు జిల్లా కార్యదర్శి ఆవేదన వ్యక్తం చేశారు.పట్టణం నుంచి పల్లెల వరకు విస్తరిస్తున్న ప్రైవేట్ వడ్డీ వ్యాపారం! అప్పుల ఊబిలో, ఉన్న గ్రామీణ ప్రాంతాలలోని సామాన్య ప్రజలు.5 లేదా 10,రూపాయల.వడ్డీ భారంతో అల్లాడుతున్న బాధితులు! ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారుల పర్యవేక్షణ ఎక్కడ..?, అని కాలువ సంసోను ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎవరి అండతో ఈ వడ్డీ వ్యాపారం సాగుతోంది? నిబంధనలు ఏం చెబుతున్నాయి? బాధితుల పరిస్థితి ఏమిటి?ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, ప్రభుత్వ అధికారులు, ప్రత్యేక, చర్యలు వడ్డీ వ్యాపారస్తులపై తీసుకోవాలని జిల్లా మాల మహానాడు ప్రధాన కార్యదర్శి కాల్వ సంసోన్, డిమాండ్ చేశారు.

ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా

జనసేన సైన్యం పనిచేయాలి సమర సన్నాహాలు!

ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ గడల శ్రీనివాసరావు శ్రేణులకు ఎన్నికల దిశానిర్దేశం






భద్రాచలం నవంబర్ 23 తొలి వార్త రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా జనసేన పార్టీ కదనరంగానికి సిద్ధమవుతోంది అని తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ కన్వీనర్ మాజీ హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాస్ రావు తెలిపారు ఈ కమంలో,ఉమ్మడి,ఖమ్మం--నల్గొండ--వరంగల్ జిల్లాల జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థి, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు భద్రాచలం పట్టణ కేంద్రంలో విస్తృతంగా పర్యటించి. భద్రాచలం నియోజకవర్గం లోని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొని ఎన్నికల వ్యూహాలపై, ఎమ్మెల్సీ అభ్యర్థి గడల శ్రీనివాసరావు చర్చించారు. పార్టీ బలోపేతం, క్షేత్రస్థాయిలో ప్రజా సంబంధాలు, నాయకులు--కార్యకర్తల సమన్వయంపై దిశానిర్దేశం చేశారు. ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమిష్టిగా పనిచేయాలని, ఎమ్మెల్సీ అభ్యర్థి గడల పిలుపునిచ్చారు.

ఇందిరమ్మ కుటుంబ 5 లక్షలు జీవిత బీమా

పథకం భరోసా కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం

గొందిగూడెం కొత్తూరు సర్పంచ్ కొండ్రు అంజమ్మ



అశ్వాపురం నవంబర్ 23 (తొలి వార్త) తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రతి కుటుంబంలో ఒక్కరికి, ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "ఇందిరమ్మ కుటుంబ 5,లక్షలు జీవిత బీమా పథకం"పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే తెలంగాణ ఎస్టి సంక్షేమ శాఖ కమిటీ చైర్మన్, పాయం వెంకటేశ్వర్లు,ఆదేశాలతో అశ్వాపురం మండల పరిధిలోని గొందిగూడెం కొత్తూరు గ్రామపంచాయతీ కార్యాలయం నందు సోమవారం స్థానిక సర్పంచ్ కొండ్రు అంజమ్మ అధ్యక్షతన (ప్రతి కుటుంబానికి ఒకరికి ఒక భరోసా) పథకం ఎన్రోల్మెంట్ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొండ్రు అంజమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం, ఆమె మాట్లాడుతూ పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు, కుటుంబంలో ఎవరైనా పెద్దదిక్కు కోల్పోతే ఆకుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఈ బీమా పథకాన్ని తీసుకువచ్చిందని, గొందిగూడెం కొత్తూరు సర్పంచ్ కొండ్రు అంజమ్మ పేర్కొన్నారు. కుటుంబంలో ఎవరికైనా అనుకోని ప్రమాదాలు లేదా అకాల మరణాలు సంభవించినప్పుడు ఆ కుటుంబాలు రోడ్డున పడకుండా ఈ బీమా పథకం అండగా నిలుస్తుందని,ఆమె తెలిపారు. గొంది గూడెం కొత్తూరు గ్రామంలోని అర్హులైన, కుటుంబాలు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ కుటుంబ వివరాలను నమోదు (ఎన్రోల్మెంట్) చేసుకోవాలని, సర్పంచ్ అంజమ్మ కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా,ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి గడపకు చేర్చడమే తమ లక్ష్యమని సర్పంచ్ కొండ్రు అంజమ్మ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గొంది గోపాలకృష్ణ, ఉపసర్పంచ్ ఎడమ సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటాచారి కొమరం పెద్ద గంగరాజు కొండ్రు,రామచంద్రయ్య, కొమరం లక్ష్మణ్, గ్రామపంచాయతీ సెక్రటరీ అధిక సంఖ్యలో పాల్గొన్న గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల కార్పొరేటర్ విమలాదేవి దంపతులు

పాల్వంచలో వివాహవేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన





భద్రాద్రి జిల్లా నవంబర్ 23 (తొలి వార్త) పాల్వంచ పట్టణంలో ఆదివారం రాత్రి జరిగిన పలు వివాహ శుభకార్యక్రమాల్లో ముఖ్యఅతిదు లుగా డిసిఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ఆయన సతీమణి పాతపాల్వంచ 46 వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు వారు ఇరువురు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.పాల్వంచ స్వాతి స్కూల్ రోడ్ శ్రీ శ్రీనివాస అపార్ట్మెంట్లో నివాసం ఉంటున్న గోరంట్ల శ్రీనివాసరాజు, ఉషారాణి దంపతుల కుమార్తె తులసి,భరత్ సునీల్ వర్మల వివాహం సందర్భంగా కొత్వాల దంపతులు పాల్గొని వధూవరులను,ఆశీర్వదించారు.పాల్వంచ ఒడ్డుగూడెం నివాసి బొమ్మ కంటి చక్రపాణి, సుజాత దంపతుల కుమారుడు సందీప్, శ్రీఅలేఖ్యల వివాహ రిసెప్షన్లో కొత్వాల దంపతులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా..

ఇందిరమ్మ కుటుంబ జీవితబీమా పథకం ప్రారంభం

సర్పంచ్ బైరెడ్డి సత్యనారాయణ చేతుల మీదుగా పథకం ప్రారంభం



గుర్రంపోడు నవంబర్ 23 తొలివార్త: గుర్రంపోడు మండలం పాల్వాయి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవితబీమా పథకాన్ని గ్రామ సర్పంచ్ బైరెడ్డి సత్యనారాయణ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు, కుటుంబ పెద్దకు ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినప్పుడు ఆ కుటుంబానికి అండగా నిలవడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొండ్రపల్లి గిరి, పంచాయతీ కార్యదర్శి తలారి యాదయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ యాదయ్య, గ్రామ పెద్దలు, నాయకులు మేకల నర్సింహా, బొడ్డుపల్లి హన్మంత్, గుర్రం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కాంగ్రెస్ నూతన

ఇంచార్జ్ బి ఎం సందీప్, కు ఘనంగా స్వాగతం పలికిన

మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎస్టీ చైర్మన్ ఎమ్మెల్యే పాయం



భద్రాద్రి జిల్లా నవంబర్ 23(తొలి వార్త) హైదరాబాద్ గాంధీ భవన్లో తెలంగాణ కాంగ్రెస్ నూతన ఇంచార్జ్ బి.ఎం సందీప్ కి ఘన స్వాగతం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి అభినందనలు తెలిపిన పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల నూతన ఇంచార్జ్‌గా బాధ్యతలు స్వీకరించిన ఏఐసీసీ నేత బి.ఎం సందీప్,ని పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే తెలంగాణ అసెంబ్లీ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు సోమవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి నూతన ఇంచార్జ్ బి.ఎం సందీప్ కి, పూల బోకే చేతికి అందించి,శాలువాలతో సత్కరించి, దేవుని ప్రసాదం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పార్టీ బలోపేతం,పై రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై కొద్దిసేపు,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల నూతన ఇన్చార్జి తో ఇరువురు మంత్రులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముచ్చటించారు.

తాటిపల్లి సుధీర్ ను అభినందించిన

వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్.

పల్లిపాడు ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు.



కొనిజర్ల నవంబర్ 23 తొలి వార్త. పల్లిపాడు ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు తాటిపల్లి సుధీర్ కి యంగ్ లీడర్షిప్ అవార్డు వచ్చిన సందర్భంగా వైరా నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మరియు ఫ్రెండ్స్ యూత్ గౌరవ సలహాదారులు లావుడియా రాములు నాయక్ పల్లిపాడు గ్రామంలోని తాటిపల్లి సుధీర్ నివాసానికి వెళ్లే ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. సమాజానికి సుధీర్ చేస్తున్న సేవలు వెలకట్టలేనివని, తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కూడా ఎన్నో సేవా కార్యక్రమాలను తనని కూడా భాగస్వామ్యం చేశారని గుర్తు చేశారు. సుధీర్ కి ముందుగా ఇంకా ఎన్నో అవార్డ్స్ రావాలని ఇంకా ఉన్నత స్థాయికి చేరాలని రాములు నాయక్ ప్రశంసించారు. సుధీర్ కి ఎన్నో అవార్డులు వచ్చాయని ఇలాంటి వాళ్లు సమాజంలో ఉండటం ఎంతో అదృష్టం అని, సుదీర్ ను వారి తల్లిదండ్రులను కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏన్కూరు మండల మాజీ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సురేష్ ప్రభాకర్ నల్లబోతు లెనిన్ తాటిపల్లి హరినాథ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 27న శ్రీ ఆంధోల్ మైసమ్మ దేవస్థానం హుండీలు లెక్కింపు



చౌటుప్పల్, నవంబర్ 23 (తొలివార్త) : చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలోని శ్రీ ఆంధోల్ మైసమ్మ దేవస్థానం హుండీలను విప్పి లెక్కించే కార్యక్రమం ఈ నెల 27వ తేదీన నిర్వహించనున్నట్లు దేవ స్థానం కార్యనిర్వహణాధికారి తెలియజేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీ ఆంధోల్ మైసమ్మ దేవస్థానంలో ఈ లెక్కింపు కార్యక్రమం జరగనుందని పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. నవంబర్ 27శుక్రవారం రోజున ఉదయం 10.00 గంటలకు దేవాదాయశాఖ పర్యవేక్షణాధికారి, రెవెన్యూ అధికారులు, పోలీస్ వారు,దేవస్థానం చైర్మన్ మరియు ధర్మకర్తలు,గ్రామ పెద్దల సమక్షంలో దేవస్థానం హుండీలను విప్పి,లెక్కించుటకు నిర్ణయించినట్లు లేఖలో పేర్కొన్నారు. ఈ విషయాన్ని భక్తులకు తెలియజేయాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారి కోరారు.

రామన్నపల్లి గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం

అధ్యక్షునిగా మదరమోని అంజిలయ్య ఏకగ్రీవ ఎన్నిక

అధ్యక్షునిగా మాదరమోనీ అంజిలయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

ఉపాధ్యక్షులుగా దుప్పటి గట్టు అంజలయ్య

కార్యదర్శిగా కుల్కచర్ల అంజలయ్య





మహబూబ్నగర్ 22 నవంబర్ (తొలివార్త): రామన్నపల్లి గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన పాలకవర్గం ఈరోజు రామన్నపల్లి గ్రామపంచాయతీలో ఎన్నికల అధికారుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నికైంది. గ్రామంలో 52 మంది సభ్యుల నుండి 9 మంది డైరెక్టర్లుగా ఎన్నుకొని మరియు ముగ్గురిని అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, ఒక కార్యదర్శి నీ సొసైటీ సభ్యులందరూ కూడా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, అధ్యక్షులుగా మాదరమోనీ అంజిలయ్య, ఉపాధ్యక్షులుగా దుప్పటి గట్టు అంజలయ్య, కార్యదర్శిగా కుల్కచర్ల అంజలయ్య ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా వచ్చేసినటువంటి వారు ఎన్నికైన కమిటీకి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు, మత్స్యకారుల సంక్షేమం, సంఘ అభివృద్ధి, సభ్యుల సమస్యల పరిష్కారం కోసం అందరినీ కలుపుకొని పనిచేస్తామని తెలిపారు. మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తూ సంఘాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు, సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, మత్స్యకారులు పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

గ్రూప్1లో జనరల్ ఏపీవో గా ఆదివాసి బిడ్డ సున్నం రాంబాబుకు పదోన్నతి

ఘనంగా శాలువాలతో సన్మానం చేసిన

ఆదివాసి జేఏసీ సంఘాల ప్రతినిధులు



భద్రాచలం నవంబర్ 23 (తొలి వార్త) భద్రాచలం ప్రాంతంలోని మురుమూరు గ్రామానికి చెందిన ఆదివాసీ కోయ సామాజికవర్గ బిడ్డ సున్నం రాంబాబు గ్రూప్--1 క్యాడర్‌లో అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ పీ ఓ, జనరల్ గా పదోన్నతి పొందడం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు భద్రాచలం ప్రాంతానికి గర్వకారణమని భద్రాచలం ఆదివాసీ ఐక్య వేదిక ప్రతినిధులు పేర్కొన్నారు. చిన్న వయసులోనే తన ప్రతిభ, కృషి, పట్టుదలతో ఈ ఉన్నత స్థాయికి ఎదిగిన రాంబాబు ప్రస్తుతం భద్రాచలం ఐటిడీఏలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తూ, పదోన్నతిపై ఏటూరునాగారం ఐటిడీఏకు ఏ పీ ఓ, జనరల్‌గా బదిలీపై వెళ్తున్నారు.ఏపీఓ జనరల్‌గా పదోన్నతి పొందిన తొలి ఆదివాసీ కోయ సామాజికవర్గ వ్యక్తిగా ఆయన గుర్తింపు సాధించడం ఆదివాసీ యువతకు,స్ఫూర్తిదాయకమని, ఆదివాసి చేసిన నాయకులు ప్రజాప్రతినిధులు, ప్రతినిధులు పేర్కొన్నారు. భద్రాచలం ప్రాంతం నుంచి ఈ స్థాయికి ఎదగడం ప్రతి ఒక్కరికీ గర్వకారణమని కొనియాడారు.ఈ సందర్భంగా భద్రాచలం ఆదివాసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఏ పీ ఓ, సున్నం రాంబాబు కి పూల బొకేలు అందజేసి, స్వీట్లు తినిపిస్తూ ఘనంగా శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ.. రాంబాబు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు,అధిరోహించి,త్వరలోనే ఐఏఎస్ కేడర్‌లోనూ ఎదిగి ఆదివాసీ సమాజానికి ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ప్రాంతానికి మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని, ఆదివాసి సంఘాల జేఏసీ నాయకులు ఆకాంక్షించారు. ఆయన ప్రస్థానం ఆదివాసీ యువతకు మార్గదర్శకంగా నిలవాలని అభిలషించారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసి సంఘాల నాయకులు మాజీ జెడ్పీటీసీలు కుంజా ధర్మా, గుండు శరత్, నాయకులు పూనెం వీరభద్రం, తెల్లం రమణయ్య, పూనెం నాగేశ్వరరావు,ఆదివాసి యువజననాయకులు కుంజా సంతోష్, కోర్సా చినబాబు దొర,ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ ఏ టి ఏ నాయకులు కల్లూరి జయబాబు,రేసు వెంకటేశ్వర్లు, నానామాద్రి వెంకటేశ్వర్లు, పాయం వెంకటరత్నం, పొడియం నాగేశ్వరరావు, వాసం ఆదినారాయణ, మానె నవీన్, ఆదివాసి సంఘాల నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వే బిల్లులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు లారీలు పట్టివేత

125.260 మెట్రిక్ టన్నుల ఇసుక సీజ్



చౌటుప్పల్,నవంబర్ 23(తొలివార్త): అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు లారీలను గనులు మరియు భూగర్భ వనరుల శాఖ అధికారులు పట్టుకుని చౌటుప్పల్ పోలీసులకు అప్పగించారు.సోమవారం గనులు మరియు భూగర్భ వనరుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె.రాఘవరెడ్డి,వారి సాంకేతిక సిబ్బంది చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించారు.

మొదటి ఘటన-పంతంగి టోల్ గేట్:

సోమవారం తెల్లవారుజామున సుమారు 03:00 గంటల సమయంలో పంతంగి టోల్ గేట్ వద్ద నిర్వహించిన తనిఖీలలో రాజమండ్రి నుండి హైదరాబాద్ కు ఎలాంటి చెల్లుబాటు అయ్యే వే బిల్లులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న టిఎస్ 30 టిఎ5213 నంబరు గల లారీని గుర్తించారు.సదరు లారీలో 61.130 మెట్రిక్ టన్నుల ఇసుక ఉన్నట్లు గుర్తించారు.లారీ డ్రైవర్ కర్నాటి రమేష్,తండ్రి నర్సింహ,వయస్సు (27)కొండాపురం గ్రామం,చండూరు మండలం నివాసిలారీ యజమాని కర్నాటి మణికుమార్,తండ్రి శ్రీనివాస్, వయస్సు(25) సంవత్) పుట్టపాక గ్రామం,నారాయణపూర్ మండలం,యాదాద్రి భువనగిరి జిల్లా నివాసి.



రెండవ ఘటన-దివీస్ కంపెనీ,అంకిరెడ్డిగూడెం:

సోమవారం ఉదయం సుమారు 06:00 గంటల సమయంలో అంకిరెడ్డిగూడెం గ్రామ సమీపంలోని దివీస్ కంపెనీ వద్ద తనిఖీలు నిర్వహించగా,రాజమండ్రి నుండి హైదరాబాద్ కు ఎలాంటి చెల్లుబాటు అయ్యే వే బిల్లులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న టీజీ 07 డబ్యూ3849 నంబరు గల లారీని గుర్తించారు.సదరు లారీలో 64.130 మెట్రిక్ టన్నుల ఇసుక ఉన్నట్లు గుర్తించారు.లారీ డ్రైవర్ బొమ్మరగోని బాల సిద్ధార్థ,తండ్రి సైదులు, వయస్సు (20) వాయిలపల్లి గ్రామం,నారాయణపూర్ మండలం నివాసి.క్లీనర్ దామెర హనుమాన్,తండ్రి నర్సింహ, వయస్సు (21) షిర్డాపల్లి గ్రామం,చండూరు మండలం,నల్గొండ జిల్లా నివాసి.లారీ యజమాని బండమీది స్వామి,సాయగోనిగూడెం గ్రామం, నారాయణపూర్ మండలం,యాదాద్రి భువనగిరి జిల్లా నివాసి.ఈ రెండు లారీలలో కలిపి మొత్తం 125.260 మెట్రిక్ టన్నుల ఇసుక ఉన్నట్లు గుర్తించారు.సంబంధిత శాఖ అధికారుల ఫిర్యాదుల మేరకు చౌటుప్పల్ పోలీసులు తదుపరి చట్టపరమైన చర్యలు చేపడుతున్నారు.

చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ 19వ వార్డు అధ్యక్షుడిగా చింతకింది గణేష్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక



చౌటుప్పల్,నవంబర్ 23(తొలివార్త): చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచనలు డీసీసీ కమిటీ ఆదేశాల మేరకు మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 19వ వార్డు నూతన వార్డు కమిటీ,బూత్ కమిటీల ఏర్పాటు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా చింతకింది గణేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అలాగే వార్డులో నూతన బూత్ కమిటీలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్,మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి లు మాట్లాడుతూ.. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ వ్యాప్తంగా వార్డు కమిటీలు,బూత్ కమిటీలను ఏర్పాటు చేస్తూ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.పార్టీ సంస్థాగత నిర్మాణంలో ప్రతి కార్యకర్త భాగస్వామిగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్,ఎఎంసి డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్,మున్సిపాలిటీ కమిటీ సభ్యులు ఇప్ప వెంకటేశం,ఎర్రగోని లింగస్వామి యాదవ్,సామకూర యాదయ్య,వర్మాల వెంకటకుమార్,సయ్యద్ నవాయుద్దీన్,బత్తుల రాజు,మునుకుంట్ల శేఖర్ తదితర మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



19వ వార్డు ముఖ్య నాయకులు:

వర్గాల రాము,డాకోజు అజయ్,సంతోష్,మహమ్మద్ జాన్,మహమ్మద్ పరేజ్,ఎలమోని శ్రీకాంత్,వెల్పర్తి రాజేష్,యాట సంతోష్, వీరమల్ల శ్రీశైలం,ఎండి అబ్బాస్,ఎండి షారుక్,గుర్రం శ్రీను,అన్నవేర్ని రమేష్,బడే రాఘవేంద్ర,తిరందాజ్ శ్రీధర్,రాకేష్,ఎండి అల్లం పాషా,మలిగే రాజు,లింగస్వామి, మునుకుంట్ల చందు,వర్గాల రాహుల్,బత్తుల రాజు రమేష్,మునుకుంట్ల జంగయ్య,ఎండి వసీం,ఎలమోని శివాజీ,జానీ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు మంత్రులను కలిసి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి నిధులు కోరిన

తెలంగాణ ఎస్టి సంక్షేమ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



భద్రాద్రి జిల్లా నవంబర్ 23 (తొలి వార్త) హైదరాబాదులో సోమవారం ముగ్గురు రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ మంత్రులను కలిసి, పినపాక నియోజకవర్గానికి సమగ్ర అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని, మంత్రులు ధన సరి సీతక్క అడ్లూరి లక్ష్మణ్ దామోదర్ రాజానరసింహ,లకు వినతిపత్రాలు అందజేసి నిధులు కోరిన పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే, తెలంగాణ అసెంబ్లీ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు రూ. 44 కోట్లతో పంచాయతీరాజ్ పనులు, రూ. 86 కోట్లతో గిరిజన సంక్షేమ పనులకు ప్రతిపాదనలు, మణుగూరు ఆసుపత్రిని 150 పడకలకు, గుండాల పీహెచ్‌సీని 30 పడకలకు అప్‌గ్రేడ్ చేయాలని విజ్ఞప్తి,సానుకూలంగా స్పందించిన ముగ్గురు రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ మంత్రులు సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దామోదర్ రాజనర్సింహ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ సమగ్రాభివృద్ధి లక్ష్యంగా నియోజకవర్గ శాసనసభ్యులు, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు సోమవారం హైదరాబాద్‌లో రాష్ట్ర మంత్రులను కలిసి నిధుల మంజూరు కోసం వినతిపత్రాలు అందజేశారు.1.పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీమతి సీతక్క తో భేటీ:నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ. 44 కోట్ల అంచనా వ్యయంతో కూడిన ప్రతిపాదనలను మంత్రి దనసరి సీతక్క కి అందజేశారు. బీటీ రోడ్ల నిర్మాణం, హైలెవల్ బ్రిడ్జిలు, చెప్టాలు (చెక్ డ్యామ్‌లు/కల్వర్టులు), అంగన్‌వాడీ భవనాలు, గ్రామ పంచాయతీ భవనాలు,ఈఓ బిల్డింగ్‌ల నిర్మాణంతో పాటు ఇతర మౌలిక వసతుల కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు.2. గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో భేటీ: గిరిజన ప్రాంతాల అభివృద్ధి, విద్యా వసతుల మెరుగుదల కోసం రూ. 86 కోట్ల అంచనా వ్యయంతో కూడిన ప్రతిపాదనలను మంత్రి కి సమర్పించారు. గిరిజన గ్రామాలకు రవాణా, ప్రయాణ సౌకర్యాల కల్పన, ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం,గిరిజన ఆశ్రమ పాఠశాలలు మరియు హాస్టళ్లలో మౌలిక వసతుల కల్పన, నూతన భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.3. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తో భేటీ: నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పలు కీలక ప్రతిపాదనలను ఆరోగ్య మంత్రి కి అందజేశారు: మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ప్రస్తుతం ఉన్న 100 పడకల నుండి అదనంగా 50 పడకలు చేర్చి 150 పడకల ఆసుపత్రిగా స్థాయి పెంచి, పూర్తి స్థాయి సౌకర్యాలు, నిధులు మంజూరు చేయాలి.గుండాల మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పి హెచ్ సి, 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలి. సారపాకలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పి హెచ్ సి, మంజూరు,చేయాలి.పినపాక,నియోజకవర్గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పి హెచ్ సి ఎస్ డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి.మణుగూరు ప్రభుత్వ 100 పడకల ఏరియా ఆసుపత్రి, సీహెచ్‌సీ, పీహెచ్‌సీలలో ఖాళీగా ఉన్న వైద్యులు, సిబ్బంది పోస్టులను తక్షణమే ,భర్తీ, చేయాలి. తెలంగాణ అసెంబ్లీ ఎస్టి సంక్షేమ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమర్పించిన అన్ని ప్రతిపాదనల పట్ల, ముగ్గురు మంత్రులు సీతక్క అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దామోదర్ రాజనర్సింహ,వారు ముగ్గురు సానుకూలంగా స్పందించి, త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు.



కలెక్టర్ సారూ.. కనికరించండి! దివ్యాంగ దంపతులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయండి

అనారోగ్యంతో మంచానికే పరిమితమైన మహిళకు పింఛన్ కల్పించండి



వలిగొండ, నవంబర్ 23 (తొలి వార్త) యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పలువురు బాధితులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాలు సమర్పించారు. ఇందులో భాగంగా ఇద్దరు దివ్యాంగులైన దంపతులు తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరగా, ఆరేళ్లుగా అనారోగ్యంతో మంచానికే పరిమితమైన మరో మహిళ పింఛన్ మంజూరు చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

దివ్యాంగ దంపతులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన జక్కుల లక్ష్మీదేవి, రాజు దంపతులిద్దరూ శారీరక దివ్యాంగులు. వైకల్యం కారణంగా ఎలాంటి పనులు చేసుకోలేని పరిస్థితిలో ఉన్నామని, తమకు ఇద్దరు పిల్లలు ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కులాంతర వివాహం చేసుకున్న తాము సొంత ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం గత జూలై నెలలో కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవడంతో పాటు, అనంతరం ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు సమర్పించినట్లు పేర్కొన్నారు. అయినప్పటికీ ఇప్పటివరకు తమకు ఇల్లు మంజూరు కాలేదని వాపోయారు. తమ కుటుంబ పరిస్థితిని, దివ్యాంగులమైన తమ ఇబ్బందులను మానవతా దృక్పథంతో పరిశీలించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని సోమవారం కలెక్టర్‌ను కలిసి వేడుకున్నారు.

ఆరేళ్లుగా మంచానికే పరిమితం.. పింఛన్ మంజూరు చేయండి



గుండాల మండలం తురకల శాపురం గ్రామానికి చెందిన ఉప్పుల దానమ్మ గత ఆరేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతూ మంచానికే పరిమితమయ్యారు. అనారోగ్యం కారణంగా ఎలాంటి పనులు చేసుకోలేక కుటుంబ పోషణతో పాటు వైద్య ఖర్చులకు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. మందులు కొనుగోలు చేసేందుకు సైతం ఆర్థిక స్థోమత లేక అవస్థలు పడుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. తన పరిస్థితిని మానవతా దృక్పథంతో పరిశీలించి అర్హత మేరకు పింఛన్ సౌకర్యం కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. బాధితుల పరిస్థితిని పరిశీలించి అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి ఆదుకోవాలని వారు జిల్లా కలెక్టర్‌ను వేడుకున్నారు.

ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించిన

సర్పంచ్ ఎనిక శ్వేత



భద్రాద్రి జిల్లా నవంబర్ 23 (తొలి వార్త) తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి కుటుంబంలో ఒక్కరికి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే తెలంగాణ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు ఆదేశాలతో మణుగూరు మండల పరిధిలోని కూనవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ జీవిత 5 లక్షలు బీమా పథకాన్ని కూనవరం సర్పంచ్ ఎనిక శ్వేత చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మనోజ్ కుమార్ మార్కెట్ కమిటీ సభ్యులు, ఎనిక మంగతాయారు సెక్రటరీ ప్రసాద్ రెడ్డి ప్రజలు పాల్గొనడం జరిగింది,ఈ ప్రక్రియ ఒక నెల రోజుల పాటు ఉంటుంది ఇది కూనవరం గ్రామపంచాయతీ ప్రజలు గమనించి, ప్రతి కుటుంబంలో ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోగలరని సర్పంచ్ ఎనిక శ్వేత తెలియజేశారు.

ప్రగతి నగర్‌లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 23,తొలి వార్త ప్రతి నిధి. ఈరోజు ప్రగతి నగర్ డివిజన్‌లోని ఏనుగుల బొమ్మ సెంటర్‌లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెట్టిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలియజేశారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనగా, ప్రగతి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్ము తాతి రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా ప్రతి అర్హ కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భరోసా కల్పించడం ద్వారా పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవితక్క సమక్షంలో ఈరోజు జగత్గిరిగుట్ట కు చెందిన తెలంగాణ టి స్టాల్ సోమ్మన్న సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ రక్షణ సేన లో చేరడం జరిగింది.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 23, తొలి వార్త ప్రతి నిధి. ఈ సందర్భంగా కవితక్క వారి కి పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీ లో ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జి ఎత్తారి మారయ్య మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి శీలం వీరేందర్ నియోజకవర్గం నాయకులు మండి సాయి మైనారిటీ నాయకులు అమెర్ తదితరులు పాలొగొన్నారు. తెలంగాణ ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం లక్ష్యం గా తెలంగాణ రక్షణ సేనలోకి పెరుగుతున్న చేరికలు పార్టీ బలోపేతానికి నిదర్శనం.

ఏపీ కేబినెట్ సమావేశం నవంబర్ 27కి వాయిదా.. హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహణ

నవంబర్ 26న జరగాల్సిన ఏపీ కేబినెట్ సమావేశం 27వ తేదీకి వాయిదా

23 పట్టణ స్థానిక సంస్థల పోలింగ్ ఉన్నందున తేదీ మార్పు చేస్తూ నిర్ణయం

కేబినెట్ నోట్ విడుదల చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్

హైబ్రిడ్ విధానంలో నిర్వహించనున్న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

సచివాలయం నుంచి కొందరు వర్చువల్‌గా మరికొందరు మంత్రుల హాజరు



ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం వాయిదా పడింది. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం నవంబర్ 26న జరగాల్సిన ఈ భేటీని నవంబర్ 27వ తేదీకి రీషెడ్యూల్ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి సంబంధించిన మార్పులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) జి. సాయిప్రసాద్ సోమవారం ఒక అధికారిక కేబినెట్ నోట్ ద్వారా వెల్లడించారు. రాష్ట్రంలోని 23 పట్టణ స్థానిక సంస్థలకు (అర్బన్ లోకల్ బాడీస్) సంబంధించి నవంబర్ 26వ తేదీన పోలింగ్ జరగనుంది. ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఆ రోజున ప్రభుత్వం సాధారణ సెలవు దినంగా ప్రకటించింది. అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు ఆ ప్రక్రియలో నిమగ్నమై ఉండే అవకాశం ఉండటంతో, కేబినెట్ సమావేశాన్ని ఆ మరుసటి రోజు (నవంబర్ 27న) నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మంత్రివర్గ సమావేశాన్ని హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహించనున్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో అందుబాటులో ఉండే మంత్రులు నేరుగా భేటీకి హాజరుకావాల్సి ఉంటుంది. వివిధ కారణాల వల్ల వ్యక్తిగతంగా సచివాలయానికి రాలేని మంత్రులు వర్చువల్ విధానం (వీడియో కాన్ఫరెన్స్) ద్వారా సమావేశంలో పాల్గొనవచ్చని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పలు కీలక ప్రభుత్వ విధానాలు, తాజా పరిణామాలపై చర్చించి నిర్ణయాలు తీసుకునే అవకాశముంది.

రష్యాకు భారీ దెబ్బ.. అత్యాధునిక నౌక 'మెర్క్యురీ'ని జలసమాధి చేసిన ఉక్రెయిన్.. వీడియో పంచుకున్న జెలెన్‌స్కీ


లిబియా తీరంలో రష్యా యుద్ధనౌక మెర్క్యురీని ముంచేసిన ఉక్రెయిన్

దేశీయంగా తయారుచేసిన 7 నేవల్ డ్రోన్లతో మెరుపు దాడి

నౌకతో పాటు రష్యా కేప-27 హెలికాప్టర్ కూడా ధ్వంసం

ఆయుధాలు తీసుకెళ్తున్న రష్యా కార్గో నౌక ఎంవీ అంగారాపై దాడి

142 ప్రాంతాల్లో ఉక్రెయిన్ స్థావరాలపై విరుచుకుపడ్డామన్న రష్యా



లిబియా తీరంలో రష్యా నౌకాదళానికి ఉక్రెయిన్ భారీ షాక్ ఇచ్చింది. రష్యాకు చెందిన అత్యాధునిక యుద్ధనౌక (కార్వెట్) 'మెర్క్యురీ'ని ఉక్రెయిన్ బలగాలు విజయవంతంగా ముంచేశాయి. ఈ దాడి కోసం స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన ఏడు నేవల్ డ్రోన్లను ఉపయోగించినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ సోమవారం అధికారికంగా ప్రకటించారు. దీంతో పాటు శత్రువు ఆయుధ రవాణాకు ఉపయోగిస్తున్న 'ఎంవీ అంగారా' అనే రష్యన్ సరుకు రవాణా (కార్గో) నౌకను కూడా తాము విజయవంతంగా దెబ్బతీశామని ఆయన వెల్లడించారు. రష్యా దురాక్రమణకు దీటుగా ఉక్రెయిన్ చేపట్టిన అత్యుత్తమ ఆపరేషన్ ఇదని జెలెన్‌స్కీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ఈ దాడిని తిప్పికొట్టేందుకు రష్యా బలగాలు తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. ఉక్రెయిన్ డ్రోన్ల దాడి ధాటికి రష్యా యుద్ధనౌక మునిగిపోయిందని తెలిపారు. ఈ 'మెర్క్యురీ' నౌక రష్యా నౌకాదళంలో అత్యంత సరికొత్తది అని, ఉక్రెయిన్‌పై పూర్తిస్థాయి యుద్ధం మొదలైన తర్వాతే 2023లో దీన్ని రష్యా సైన్యంలోకి చేర్చుకున్నారని ఆయన వివరించారు. ఈ నౌక మునిగిపోవడంతో పాటు దానిపై ఉన్న 'కేఏ-27' పోరాట హెలికాప్టర్ కూడా పూర్తిగా ధ్వంసమైందని తెలిపారు. ఈ క్లిష్టమైన ఆపరేషన్‌లో పాలుపంచుకున్న ఉక్రెయిన్ సెక్యూరిటీ సర్వీస్, రక్షణ బలగాల సైనికులను జెలెన్‌స్కీ అభినందించారు. నిర్దేశిత జలాల్లో తమ సైనిక చర్యలు కొనసాగుతాయని, సొంత ఆయుధాలను మరింతగా అభివృద్ధి చేసుకుంటూ రష్యా దాడిని తిప్పికొడతామని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు, ఉక్రెయిన్ భూభాగంపై తాము పెద్ద ఎత్తున ప్రతిదాడులు చేపట్టినట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. గత 24 గంటల్లో ఉక్రెయిన్ సైన్యానికి చెందిన డ్రోన్ తయారీ కేంద్రాలు, నిల్వ ప్రాంతాలు,

ప్రజల ఆరోగ్యంపై సర్పంచ్ భూక్యా అనిత ప్రత్యేక శ్రద్ధ.

గ్రేస్ ఆస్పటల్ సహకారంతో మేకాలకుంటలో ఉచిత వైద్య శిబిరం.

కొణిజర్ల నవంబర్ 23 తొలి వార్త. గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా మేకాల కుంట సర్పంచ్ భూక్యా అనిత ప్రత్యేక చొరవ చూపారు. పేద మధ్య తరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలను చేరువ చెయ్యాలని సంకల్పంతో గ్రేస్ జనరల్ హాస్పటల్ తనికెళ్ల సహకారంతో సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సర్పంచ్ చొరవకు ఆసుపత్రి యాజమాన్యం సహకారం తోడ్పడడంతో గ్రామస్తులకు ఉచితంగా వైద్య సేవలు అందుబాటులోనికి వచ్చాయి. ఈ శిబిరంలో డాక్టర్ నరసింహారావు గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కంటి సమస్యతో బాధపడుతున్న వారికి ప్రత్యేకంగా కంటి పరీక్షల నిర్వహించి తగిన వైద్య సలహాలు అందించారు. ఈ శిబిరం ద్వారా మొత్తం 1505 మంది వైద్య సేవలను వినియోగించుకున్నారు. గ్రామంలోనే



ఉచితంగా వైద్య పరీక్షలు మందులు కంటి పరీక్షలు అందించడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య అనిత మాట్లాడుతూ పేద ప్రజలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్యానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామ ప్రజల ఆరోగ్యం పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని



పేర్కొన్నారు. ఉచిత వైద్య శిబిరానికి సహకరించిన గ్రేస్ జనరల్ హాస్పిటల్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానికులు భూక్య బాల్య ఆసుపత్రి మేనేజర్ నల్లని నరసింహారావు ప్రశాంత్ రెడ్డి ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ బోర్డు రద్దు ప్రతిపాదనను ప్రజల ముందు పెట్టాలి

యుఎస్ఎఫ్ఐ రౌండ్ టేబుల్ సమావేశంలో డిమాండ్.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 23,తొలి వార్త ప్రతి నిధి. ఇంటర్ బోర్డు రద్దు ప్రతిపాదనను ప్రజల ముందు పెట్టి, విద్యార్థి సంఘాలు, మేధావులు, ఉపాధ్యాయులు అందరి సలహాలు, సూచనలు తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్లాలని యుఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చింతల్ లోని భాగ్యరథి జూనియర్ కాలేజీలో ఇంటర్ బోర్డు రద్దు – తెలంగాణ విద్యపై ప్రభావం అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ జాతీయ సలహాదారులు అరుణ్ కుమార్, ప్రజాతంత్ర బాధ్యులు చంద్రశేఖర్, యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్, కార్యదర్శి వెంకటేష్, సహాయ కార్యదర్శి ధర్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్ బోర్డు రద్దు అనేది సాధారణ అంశం కాదని, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ తో ముడిపడి ఉన్న అంశమని తెలిపారు. టెన్ ప్లస్ టు విద్యా



విధానాన్ని తీసుకొచ్చే ముందు ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను అర్థం చేసుకోవాలన్నారు. హడావిడిగా నిర్ణయాలు తీసుకుంటే విద్యార్థులకు నష్టం జరుగుతుందని హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో మౌలిక సదుపాయాల కొరత, ఉపాధ్యాయుల కొరత, ఫీజుల భారం, స్కాలర్ షిప్ లు, బస్ పాస్ సమస్యలు, పరీక్షల నిర్వహణ, మూల్యాంకనం వంటి అంశాలపై ప్రభుత్వం ముందుగా స్పష్టత ఇవ్వాలని కోరారు. ఇంటర్ బోర్డు రద్దు చేస్తే ఆ బాధ్యతలు ఏ సంస్థ చూస్తుంది, విద్యార్థులకు ఏ విధంగా న్యాయం జరుగుతుంది అనే విషయాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని సూచించారు. పేద, మధ్యతరగతి, గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యను వ్యాపారంగా మార్చకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని కోరారు.విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం రానున్న రోజుల్లో జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, ఆందోళనలు, వినతి పత్రాల సమర్పణ చేపడతామని తెలిపారు. ప్రభుత్వం అన్ని విద్యార్థి సంఘాలతో, ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం నిర్వహించి వారి సూచనలను విధానంలో చేర్చాలని కోరారు. ఈ సమావేశంలో పలు విద్యార్థి సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రజలవద్దకే ప్రజాపాలన.

కూన శ్రీశైలం గౌడ్ అన్న ఆదేశాల మేరుకు

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 23,తొలి వార్త ప్రతి నిధి. ఈరోజు రోడమేస్త్రి నగర్ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో జరిగిన వన్ డే వన్ వార్డ్ కార్యక్రమం లో భాగంగా రోడమేస్త్రి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగుమస్తా మధుసూదన్ పాల్గొని చింతల్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ లక్ష్మి ప్రసన్న మేడంకి డివిజన్ లో నెలకొన్న పలు సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది.రోడమేస్త్రి నగర్ డివిజన్ లోని బస్తిల్లో ప్రజాప్రభుత్వం లో ఇప్పటికే కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి అని రోడ్లు డ్రైనేజ్ మరియు కమిటీ హాల్స్ అనేక పనులు జరుగుతున్నాయి అని దానికి సహకారం అందిస్తున్న కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్న కి మరియు డిప్యూటీ కమీషనర్ లక్ష్మి ప్రసన్న మేడం కి



ప్రతి ఒక డిపార్ట్మెంట్ అధికారులుకు ధన్యవాదములు తెలియజేయడం జరిగింది.ముఖ్యంగా శ్రీనివాస్ నగర్ లో స్మశాన వాటికను మోడల్ స్మశాన వాటిక చేయాలి అని అన్ని సదుపాయలు కల్పించాలి అన్ని అలాగే (మాక్తునగర్ సబ్సటేషన్)పక్కన ఉన్న ఖాళీ స్థలంలో చెత్త వేయడం ద్వారా ప్రజలు తీవ్ర రోగాల బారిన పడుతున్నారు అని డివిజన్ అధ్యక్షులు గుమస్తా మధుసూదన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఐలయ్య గౌడ్ మరియు రషీద్ అన్న తో కల్సి అక్కడ చెత్త వేయకుండా చూడాలి అని డిప్యూటీ కమిషనర్ ని కోరడం జరిగింది.పెండింగ్ లో ఉన్న వర్క్ ను త్వరగా శాంక్షన్ అయేలా చూడాలి అని దానికి వారు స్పందిస్తూ సెకండ్ ఫేస్ లో పనులు పూర్తి అయేలా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎక్స్ కో ఆప్షన్ సభ్యులు రషీద్ అన్న, సీనియర్ జిల్లా నాయకులు ఐలయ్య గౌడ్ అన్న లెనిన్ నగర్ బస్తీ ప్రెసిడెంట్ రాజరెడ్డి,నరేష్ మైనారిటీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రజాక్ , మొయిన్ , చాంద్ పాషా సంజీవ్ ,మరియు సీనియర్ నాయకులు రాంరెడ్డి మహిళ కాంగ్రెస్ నాయకురాలు కల్పనరెడ్డి రాధికా మరియు పలు కాలనీలా అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా.. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తున్నాం

బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 23,తొలి వార్త ప్రతి నిధి. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్న క్రమంలో, ఈరోజు నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రగతి నగర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద సుమారు రూ.55 లక్షల వ్యయంతో చేపట్టనున్న త్రాగునీటి పైప్‌లైన్ నిర్మాణ పనులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే సంకల్పంతో నిరంతరం పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే లక్ష్యంతో గత 12 ఏళ్లుగా కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి ప్రగతి నగర్‌తో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు, త్రాగునీటి సరఫరా, సీసీ రోడ్లు తదితర మౌలిక



వసతులను అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రానున్న రోజుల్లో కూడా మరిన్ని అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టి, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సర్కిల్ ఉప కమిషనర్ సాబేర్ అలీ, వాటర్ వర్క్స్ జీఎం నాగ పరిమళ, డీఎం రజినీకాంత్ రెడ్డి, మేనేజర్ భాస్కర్, మాజీ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు బాలాజీ నాయక్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు చంద్రగిరి సతీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివరెడ్డి, మహిళా అధ్యక్షురాలు అర్పితా ప్రకాష్, సీనియర్ నాయకులు శ్రీకర్ గుప్తా, చంద్రయ్య, తోట బిక్షపతి, జస్వంత్, స్వామి, రామకృష్ణ రెడ్డి, కృష్ణ, అహ్మద్, జయరాజ్, మహిళా నాయకురాళ్లు కృష్ణ మంజరి, లలితా రెడ్డి, అంజలి, భారతి, శోభ, యశోద తదితరులు పాల్గొన్నారు.

గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష.. ఇతర రాష్ట్రాల సీఎంలకూ ఆహ్వానం

డిసెంబర్ 7 నుంచి 9 వరకు గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ

భారత్ ఫ్యూచర్ సిటీలోని స్కిల్స్ వర్సిటీలో ఏర్పాట్లు

80 వేల చదరపు మీటర్లలో భారీ మల్టీ సెక్టార్ ఎక్స్‌పో

వెయ్యికి పైగా దేశ విదేశీ సంస్థల ప్రతినిధుల రాక

ఎయిర్ షో, క్లైమేట్ కాంక్లేవ్, ఎడ్యుకేషన్ ఎక్స్‌పోల నిర్వహణ

రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడులను భారీగా ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026'ను నిర్వహించనుంది. 'భారత్ ఫ్యూచర్ సిటీ'లోని యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ప్రాంగణంలో డిసెంబర్ 7 నుంచి 9 వరకు మూడు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. సుమారు 80 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో అతిపెద్ద బహుళ రంగాల ఎక్స్‌పోగా దీనిని ఏర్పాటు చేస్తున్నారు. ఈ మెగా ఈవెంట్ ఏర్పాట్ల పురోగతిపై ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. సమ్మిట్ ప్రాంగణంలో వేదికలు, వివిధ సెక్టార్ల హాల్స్ నిర్మాణం, అంతర్జాతీయ ప్రతినిధుల ఆహ్వానాలు, కార్యక్రమాల నిర్వహణపై అధికారులకు సీఎం పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా రక్షా ఎక్స్‌పో, ఇండియా జాయ్, స్టార్టప్ పెవిలియన్, ఫార్మా అండ్ లైఫ్ సైన్సెస్ ఎక్స్‌పో, వ్యవసాయ అనుబంధ రంగాల ప్రదర్శన, తెలంగాణ పెవిలియన్, ఎడ్యుకేషన్ ఎక్స్‌పో, క్లైమేట్ కాంక్లేవ్‌లను సమర్థంగా నిర్వహించాలని సూచించారు. దాదాపు వెయ్యికి పైగా ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరుకానున్న నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీ ద్వారా ప్రవేశం కల్పించాలని తెలిపారు. అలాగే విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది ప్రతినిధులతో ఎంతో మర్యాదగా వ్యవహరించేలా ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ అంతర్జాతీయ సదస్సులో తెలంగాణ చరిత్ర, సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. కాకతీయుల శిల్పకళ, సమ్మక్క సారలమ్మ ఆలయ తోరణాల నమూనాలు, సోమశిల ఆలయం, నిర్మల్ పెయింటింగ్స్, భౌగోళిక గుర్తింపు (జీఐ) పొందిన ఉత్పత్తులు, చేనేత కళా వైభవాన్ని ప్రతిబింబించేలా స్టాళ్లను తీర్చిదిద్దాలని చెప్పారు. రాష్ట్ర ప్రగతితో పాటు భవిష్యత్ ప్రాజెక్టు అయిన 'గాంధీ సరోవర్' ప్రణాళికలను కూడా ఇక్కడ



ప్రదర్శించనున్నారు. డిసెంబర్ 7న ఆర్మ్డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే సందర్భంగా రక్షా ఎక్స్‌పోలో భాగంగా ప్రత్యేక కార్యక్రమాలతో పాటు ఎయిర్ షో నిర్వహించనున్నారు. ఈ వైమానిక ప్రదర్శనను వీక్షించేందుకు ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు. మరోవైపు క్లైమేట్ కాంక్లేవ్‌లో సద్గురు జగ్గీ వాసుదేవ్, ఐక్యరాజ్యసమితి ప్రతినిధులు, అంతర్జాతీయ స్థాయి నిపుణులు ప్రసంగించనున్నారు. గ్రీన్ ఎకానమీపై రౌండ్ టేబుల్ సమావేశంతో పాటు ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు, స్టార్టప్‌లు ఇందులో భాగస్వామ్యం కానున్నాయి. ఎడ్యుకేషన్ కాంక్లేవ్‌లో ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంతో పాటు యూకే, యూరోపియన్ పెవిలియన్లను ఏర్పాటు చేస్తున్నారు. స్థానికంగా ఉన్న ఐఎస్‌బీ, ఐఐటీ హైదరాబాద్, నల్సార్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రతినిధులు విదేశీ నిపుణులతో చర్చలు జరపనున్నారు. డిసెంబర్ 7న 'స్కూల్స్ ఆఫ్ ది ఫ్యూచర్', 8న 'విద్యాసంస్థల్లో సంస్కరణలు' అనే అంశాలపై జరిగే ప్రత్యేక చర్చల్లో ముఖ్యమంత్రి స్వయంగా పాల్గొంటారు. మీడియా, గేమింగ్ రంగానికి చెందిన 'ఇండియా జాయ్ 2026' వేదికపై అడోబ్, సోనీ, ఉబిసాఫ్ట్ వంటి సుమారు 150 ఏవీజీసీ కంపెనీలు తమ ప్రదర్శనలను ఇవ్వనున్నాయి. ముఖ్యమైన అంతర్జాతీయ ప్రతినిధులతో పాటు ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులను కూడా ఈ సమ్మిట్‌కు ఆహ్వానించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆహ్వానాల ప్రక్రియ బాధ్యతలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబులకు అప్పగించారు. ఈ సమీక్షా సమావేశంలో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

జోరుగా భూముల కేటాయింపులు ప్రాజెక్టులు ప్రారంభించడమే లక్ష్యంగా అడుగులు

ఎస్ ఐపీబీ ఆమోదించిన ప్రాజెక్టుల కోసం 28 వేల 832 ఎకరాలు అవసరమని ఏపీఐఐసీ గుర్తించింది. ఇప్పటికే 10 వేల 389 ఎకరాలను పరిశ్రమలకు అప్పగించింది.పరిశ్రమల ఏర్పాటుకు భూముల కేటాయింపులో ప్రభుత్వం వేగం పెంచింది. పెట్టుబడులకు అనుగుణంగా భూసేకరణ, భూముల అప్పగింత ప్రక్రియలను పరుగులు పెట్టిస్తోంది. ఎస్ఐపీబీ ఆమోదించిన ప్రాజెక్టుల కోసం 28 వేల 832 ఎకరాలు అవసరమని ఏపీఐఐసీ గుర్తించింది. ఇప్పటికే 10 వేల 389 ఎకరాలను పరిశ్రమలకు అప్పగించింది. గత రెండేళ్లలో పరిశ్రమలకు కేటాయించిన భూములే గత దశాబ్దకాలంలో జరిగిన మొత్తం కేటాయింపుల్లో 37 శాతంగా ఉన్నాయి.3 జిల్లాల వాటా 91 శాతం: రాష్ట్రంలోప్రాజెక్టులను క్షేత్రస్థాయిలో ప్రారంభించడమే లక్ష్యంతో జిల్లాల వారీగా భూముల కేటాయింపులు జోరందుకున్నాయి. ప్రకాశం జిల్లాలో అత్యధికంగా 4 వేల 524 ఎకరాలు పరిశ్రమలకు అప్పగించారు. అనకాపల్లిలో 3 వేల 98, నెల్లూరులో వెయ్యి 872 ఎకరాలు కేటాయించారు. ఈ మూడు జిల్లాల్లోనే మొత్తం 9 వేల 494 ఎకరాలు పరిశ్రమలకు అందించారు. అంటే ఇప్పటివరకు అప్పగించిన భూముల్లో ఈ మూడు జిల్లాల వాటా 91 శాతం.చిత్తూరు జిల్లాలో 312, శ్రీసత్యసాయి జిల్లాలో 130, తిరుపతిలో 46 ఎకరాలు వివిధ ప్రాజెక్టులకు కేటాయించారు. ఫార్మాస్యూటికల్, ఎలక్ట్రానిక్స్, ఆటోమోటివ్, ఇంజినీరింగ్ క్లస్టర్ల ఏర్పాటుకు ఈ భూములను వినియోగించనున్నారు. పారిశ్రామిక



అవసరాల కోసం భూసేకరణను కూడా ఏపీఐఐసీ వేగవంతం చేసింది. 2024 జూన్ నుంచి ఇప్పటివరకు 88 వేల 955 ఎకరాల సేకరణకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ఇందులో పది జిల్లాల్లోని ప్రాజెక్టులకు 28 వేల 832 ఎకరాలు అవసరం.గత రెండేళ్లలో జరిగిన భూసేకరణలో ఐదు జిల్లాలు కీలకంగా నిలిచాయి. ప్రకాశం జిల్లాలో అత్యధికంగా 5 వేల 790 ఎకరాలు సేకరించారు. అనకాపల్లిలో 3 వేల 152, కర్నూలులో 2 వేల 517 ఎకరాలు సమకూర్చారు. శ్రీసత్యసాయి, కడప జిల్లాల్లో 1,600 ఎకరాల చొప్పున సేకరించారు. ఈ ఐదు జిల్లాల్లోనే 15 వేల 320 ఎకరాలు అందుబాటులోకి తెచ్చారు.నీటి సరఫరా లైన్: 2024 జూన్ నుంచి ఇప్పటివరకు సేకరించిన భూముల్లో ఇది 62 శాతం. పరిశ్రమల స్థాపనకు భూములు సిద్ధం చేయడంలో ఏపీఐఐసీ అనుసరిస్తున్న వేగానికి పలు ప్రాజెక్టులు ఉదాహరణగా నిలుస్తున్నాయి. కర్నూలు జిల్లాలో రిలయన్స్ బెవరేజెస్ ప్రాజెక్టుకు భూసేకరణ, భూవినియోగ మార్పిడి, భూముల అప్పగింత, రిజిస్ట్రేషన్ ప్రక్రియలను వేగంగా పూర్తి చేసింది. ప్రాజెక్టుతో పాటు పరిసర పారిశ్రామిక ప్రాంత అవసరాల కోసం 13.3 కిలోమీటర్ల నీటి సరఫరా లైన్ కూడా ఏర్పాటు చేసింది.అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో ఆర్సెలార్ మిత్తల్, నిప్పన్ స్టీల్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌కు 5 వేల 465 ఎకరాలు అందించింది. దీంతో 16 నెలల్లోనే ప్రాజెక్టు గ్రౌండింగ్ సాధ్యమైంది. విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో గూగుల్ డేటా సెంటర్‌కు అవసరమైన 601 ఎకరాలను అప్పగించింది. 2024 సెప్టెంబరులో గూగుల్‌తో సంప్రదింపులు ప్రారంభం కాగా 2026 ఏప్రిల్‌లో ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగింది. ప్రకాశం జిల్లాలోని రామాయపట్నం పోర్టు సమీపంలో బీపీసీఎల్ చమురుశుద్ధి కర్మాగారం ఏర్పాటుపైనా ఏపీఐఐసీ దృష్టి సారించింది.ఈ ప్రాజెక్టుకు మొత్తం 6 వేల ఎకరాలు అవసరమని ప్రతిపాదించగా ఇప్పటికే 4 వేల 490 ఎకరాలు సంస్థకు అప్పగించింది. పెట్రోలియం పార్కు అభివృద్ధి కోసం మరో 907 ఎకరాల భూసేకరణ కొనసాగిస్తోంది. ఇలా ప్రధాన పెట్టుబడి ప్రాజెక్టులకు అవసరమైన భూములను సమకూర్చడంతో పాటు మౌలిక సదుపాయాలను కల్పిస్తూ పరిశ్రమల ఏర్పాటును అమలు దశలోకి తీసుకెళ్తోంది.

భాగ్యనగరంలో ట్రాఫిక్ రద్దీకి ఎక్స్‌ప్రెస్ రైళ్లతో చెక్ రూ.50 కంటే తక్కువ ధర, 2 గంటల సమయం ఆదా

హైదరాబాద్‌లో సబర్బన్, ఎక్స్‌ప్రెస్ రైళ్లు ప్రయాణికులకు ట్రాఫిక్ సమస్య తగ్గిస్తున్నాయి. తక్కువ ఖర్చుతో ఎక్కువ సమయాన్ని ఆదా చేసేందుకు కూడా ఈ రైలు సేవలను వినియోగి స్తున్నారు.హైదరాబాద్ మహానగరంలో వాహనాల రద్దీ పెరుగుతుం డటంతో ఐటీ ఉద్యోగులతోపాటు సామాన్య ప్రయాణికులు రోడ్లపైనే విలువైన సమయాన్ని కోల్పోతున్నారు. నగరంలోని సబర్బన్ రైలు నెట్‌వర్క్, ప్రధాన స్టేషన్లలో ఆగే ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఈ సమస్యకు పరిష్కారాన్ని చూపుతున్నాయి. నగరంలో ప్రస్తుతం 80కి పైగా లోకల్, సబర్బన్ సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. వీటితోపాటు కీలక స్టేషన్లలో ఆగే ఇంటర్‌సిటీ, ఎక్స్‌ప్రెస్ రైళ్లు పెద్ద ఎత్తున ప్రయాణ సమయాన్ని తగ్గిస్తున్నాయి.టికెట్ ధరలు రూ.50 లోపే ఉండటంతోపాటు ట్రాఫిక్ సమస్య లేకుండా రోజుకు కనీసం రెండు గంటల సమయాన్ని ఆదా చేసుకునేందుకు ఎక్స్‌ప్రెస్, సబర్బన్ రైలు కనెక్టివిటీ ప్రత్యామ్నాయ రవాణా సౌకర్యంగా మారింది. అయితే స్టేషన్ నుంచి గమ్యస్థానానికి సులభంగా చేరుకునేందుకు లాస్ట్ మైల్ కనెక్టివిటీ కూడా మెరుగుపరిస్తే ప్రయాణికులకు మరింత ఉపశమనం లభిస్తుందని ప్రయాణికుల సంఘాల ప్రతినిధులు చెబుతున్నారు.

రోడ్డుమార్గంతో పోలిస్తే సుమారు 60 నిమిషాలు ఆదా

ఎంఎంటీఎస్ రైళ్లు ప్రతి చిన్న స్టేషన్‌లోనూ ఆగుతాయి. దీని ద్వారా కొంత మేరకు ప్రయాణ సమయం పెరుగుతుంది. అదే ప్రధాన జంక్షన్లలో మాత్రమే ఆగే ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ప్రయాణిస్తే 10 నుంచి 15 నిమిషాల సమయాన్ని ఆదా చేయొచ్చు. రోడ్డుమార్గంతో పోలిస్తే ఈ రైళ్ల ద్వారా 30 నుంచి 60 నిమిషాల సమయం ఆదా అవుతుంది. ప్రస్తుతం లింగంపల్లి – బేగంపేట – సికింద్రాబాద్ మార్గంలో సుమారు 20 ఎక్స్‌ప్రెస్ రైళ్లు, చర్లపల్లి – సికింద్రాబాద్ మార్గంలో 15, అలాగే కాచిగూడ – బొల్లారం మార్గంలో 10, ఫలక్‌నుమా నుంచి ఉమ్దానగర్ వెళ్లే మార్గంలో 8 ఎక్స్‌ప్రెస్ రైళ్లు అందుబాటులో ఉన్నాయి.

30 నిమిషాల్లోపే సికింద్రాబాద్ నుంచి లింగంపల్లికి

సికింద్రాబాద్ నుంచి బేగంపేట మీదుగా లింగంపల్లికి సుమారు 23 కి.మీ దూరం ఉంటుంది. ఈ మార్గంలో ప్రయాణించడానికి రద్దీ సమయాల్లో కనీసం గంటన్నర సమయం పడుతోంది. సాధారణ ఎంఎంటీఎస్ రైళ్లో అయితే 40 నుంచి 45 నిమిషాల్లో పూర్తి చేయొచ్చు. ఇక సికింద్రాబాద్ నుంచి బయలుదేరి బేగంపేట, లింగంపల్లి స్టేషన్లలో మాత్రమే ఆగే ఎక్స్‌ప్రెస్ లేదా ఇంటర్‌సిటీ రైళ్లో ప్రయాణిస్తే కేవలం 25 నుంచి 30 నిమిషాల్లోనే గమ్యస్థానాన్ని చేరుకోవచ్చు.

తూర్పు నుంచి పడమర వరకు

ఘట్‌కేసర్, చర్లపల్లి మీదుగా లింగంపల్లికి అంటే నగరంలో ఒక చివర నుంచి మరో చివరకు సుమారు 40 కి.మీ. దూరం ప్రయాణించాలంటే బస్సులో లేదా ప్రైవేట్ వాహనంలో దాదాపు




రెండున్నర గంటల సమయం పడుతుంది. సబర్బన్ లింక్ సర్వీసులు లేదా ప్రధాన స్టేషన్లలో ఆగే రైళ్లలో వెళ్తే ఇదే ప్రయాణాన్ని ఒక గంట పదిహేను నిమిషాల సమయంలోపే పూర్తిచేయొచ్చు.

టికెట్లు తీసుకునేటప్పుడు ఇవి గమనించాలి

ఎంఎంటీఎస్ రైళ్లలో ప్రయాణించడానికి సాధారణ సబర్బన్ టికెట్ ఉంటే సరిపోతుంది. అయితే ఎక్స్‌ప్రెస్ లేదా ఇంటర్‌సిటీ రైళ్ల కోసం మాత్రం తప్పనిసరిగా అన్ రిజర్వ్‌డ్ టికెట్ కొనుగోలు చేయాలి.టికెట్ కౌంటర్ల వద్ద క్యూలలో వేచి ఉండే సమయం వృథా చేసుకోకుండా ఆన్‌లైన్‌లో లేదా స్టేషన్లలో అందుబాటులో ఉండే ఆటోమేటిక్ టికెట్ వెండింగ్ మెషీన్‌ల ద్వారా టికెట్లు కొనుక్కోవచ్చు

హైదరాబాద్‌లో ముగిసిన ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ - 2027 వేదికగా కోల్‌కతా

హైదరాబాద్ హైటెక్ సిటీ వేదికగా నాలుగు రోజుల పాటు నిర్వహించిన ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ 85వ వార్షిక సమావేశం నేటితో ముగిసింది.నాలుగు రోజులపాటు హైదరాబాద్‌లో నిర్వహించిన ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ 85వ వార్షిక సమావేశాల్లో కీలక అంశాలపై చర్చలు జరిగాయి. తాజా సాంకేతికతలను ఉపయోగించి మరింత సురక్షితమైన, సుస్థిరమైన, మన్నికైన రహదారి మౌలిక సదుపాయాల నిర్మాణంపై దృష్టి సారిస్తూ 19 సాంకేతిక సమావేశాలు నిర్వహించారు. రోడ్లు, వంతెనల నిర్మాణం, నిర్వహణ, ప్రమాదాల తగ్గింపుకు సంబంధించిన తాజా పరిష్కారాలను ప్రదర్శించే టెక్నాలజీని ఐఆర్‌సీలో ప్రదర్శించారు. తెలంగాణ వారసత్వం, సంస్కృతిని చాటిచెప్పే సాంస్కృతిక కార్యక్రమాలు ఐఆర్‌సీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చివరిరోజున ఐఆర్‌సీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. వచ్చే ఏడాది ఐఆర్‌సీ వార్షిక సమావేశాలను పశ్చిమబెంగాల్‌లోని కోల్‌కతాలో నిర్వహించాలని సంస్థ నిర్ణయించింది.హైదరాబాద్ హైటెక్ సిటీ వేదికగా నాలుగు రోజుల పాటు నిర్వహించిన ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ 85వ వార్షిక సమావేశం నేటితో ముగిసింది. దేశ, విదేశాల నుంచి 3,000 మందికి పైగా ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొని రహదారి మౌలిక సదుపాయాల భవిష్యత్తు, ఇంజినీరింగ్‌లో నూతన ఆవిష్కరణలు, రహదారి భద్రత, సుస్థిర అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. ఐఆర్‌సీలో 19 సాంకేతిక సమావేశాలు, రహదారి నిర్మాణ రంగంలోని తాజా ఉత్పత్తులు, సాంకేతికతలు, పరిష్కారాలను ప్రదర్శించారు. 400కు పైగా స్టాళ్లతో కూడిన సాంకేతిక ఎక్స్‌పోను



ఏర్పాటు చేశారు. అతిథులకు తెలంగాణ సాంస్కృతిక వారసత్వం, సంప్రదాయాలు, పరిచయం చేసే ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. నోరూరించే 90 రకాల వంటకాలను అతిథులకు వడ్డించారు.

19 సాంకేతిక సమావేశాలు

నాలుగు రోజుల వార్షిక సమావేశంలో రహదారి భద్రత, నిర్మాణ సామగ్రి, సుస్థిర మౌలిక సదుపాయాల అభివృద్ధి, రహదారి నిర్మాణంలో అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల వినియోగం వంటి విస్తృత అంశాలపై 19 సాంకేతిక సమావేశాలు జరిగాయి. రహదారి రంగానికి చెందిన నిపుణులు పరిశోధనా పత్రాలను సమర్పించడంతో పాటు, భారతదేశ రహదారి నెట్‌వర్క్ భద్రత, నాణ్యత, మన్నిక, సుస్థిరతను మెరుగుపరిచే లక్ష్యంతో తమ అనుభవాలు, సాంకేతిక పరిజ్ఞానం, వినూత్న విధానాలను పంచుకున్నారు.సమావేశ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, సీఎం రేవంత్ రెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు హాజరయ్యారు. ఐఆర్‌సీలో సాంకేతిక ప్రదర్శన ప్రత్యేక ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అందులో ఆధునిక సాంకేతికతలు, వినూత్న నిర్మాణ పరిష్కారాలు, రహదారి అభివృద్ధి సామర్థ్యాన్ని, వేగాన్ని పెంచగల సుస్థిర పదార్థాలను ప్రదర్శించారు. దీంతోపాటు మరింత సురక్షితమైన, ప్రతికూల పరిస్థితులను తట్టుకోగల, సుస్థిర రహదారి మౌలిక సదుపాయాల నిర్మాణానికి దోహదపడే అభివృద్ధి చెందుతున్న పరిష్కారాలను తెలుసుకునే అవకాశాన్ని కల్పించినట్లు ప్రతినిధులు పేర్కొన్నారు.

సాంస్కృతిక గుర్తింపు పరిచయం

తెలంగాణ వారసత్వం, సంప్రదాయాలను తెలియజేసేవిధంగా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తద్వారా దేశ నలుమూలల నుంచి వచ్చిన సందర్శకులకు రాష్ట్రంలోని వైవిధ్యభరితమైన సాంస్కృతిక గుర్తింపును పరిచయం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. రోడ్లు, భవనాల శాఖ చేపట్టిన ముఖ్యమైన ప్రాజెక్టులు, కార్యక్రమాలను వివరించే కాఫీ టేబుల్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్ర రహదారి మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కొనసాగిస్తున్న ప్రయత్నాలను ఈ పుస్తకం ప్రతిబింబిస్తుందని అధికారులు తెలిపారు.

తిరుపతిలో మరో కొత్త నగరం.. అలిపిరి వద్ద రూ.2,750 కోట్లతో మెగా టౌన్‌షిప్

తిరుపతిలో పిలిగ్రిమ్ టౌన్‌షిప్ ఏర్పాటుకు ఆమోదం

డిసెంబర్ 20 నుంచి 29 వరకు వైకుంఠ ద్వార దర్శనాలు

సామాన్య భక్తులకు 92 శాతం దర్శన సమయం కేటాయింపు

రూ.7.5 కోట్లతో 500 నాటు ఆవుల కొనుగోలుకు నిర్ణయం

అలిపిరి నడక మార్గంలో కేబుల్ బ్రిడ్జిపై ఐఐటీ నిపుణులతో అధ్యయనం


తిరుపతిలోని అలిపిరి--ఎస్వీ జూ పార్క్ రోడ్డులోని స్థలంలో అత్యాధునిక సదుపాయాలతో పిలిగ్రిమ్ టౌన్‌షిప్ నిర్మించాలని టీటీడీ నిర్ణయించింది. శ్రీవాణి ట్రస్ట్ నిధుల నుంచి రూ.2,750 కోట్ల అంచనా వ్యయంతో దీనిని చేపట్టనున్నారు. తిరుపతికి వచ్చే భక్తులకు ఒకేచోట మెరుగైన వసతి, ఆధునిక సదుపాయాలు కల్పించడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం. ఈ ప్రాజెక్టు డీపీఆర్ (డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్), డిజైన్లు, పనుల పర్యవేక్షణ కోసం అనుభవజ్ఞులైన కన్సల్టెన్సీని నియమించేందుకు బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ ప్రణాళికా దశలోనే ఉంది.

డిసెంబర్ 20 నుంచి వైకుంఠ ద్వార దర్శనాలు

ఈ ఏడాది డిసెంబర్ 20 నుంచి 29 వరకు మొత్తం 10 రోజుల పాటు తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాలు కల్పించనున్నారు. ఈ పది రోజుల్లో సుమారు 8.34 లక్షల మంది భక్తులకు శ్రీవారి దర్శనం కల్పించేలా ప్రణాళిక సిద్ధం చేశారు. గత ఏడాదితో పోలిస్తే దాదాపు 51 వేల మందికి అదనంగా దర్శన భాగ్యం కల్పించనుండటం విశేషం. మొత్తం దర్శన సమయంలో 92 శాతం సమయాన్ని సాధారణ భక్తులకే కేటాయించాలని నిర్ణయించారు.మొదటి రెండు రోజులైన వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాల్లో ఉచిత సర్వదర్శనం ఉండదు. కేవలం ఆన్‌లైన్ ద్వారా జారీ చేసే ఎస్ఎస్‌డీ టోకెన్లు ఉన్న భక్తులను మాత్రమే దర్శనానికి అనుమతిస్తారు. మిగిలిన ఎనిమిది రోజులు సర్వదర్శనం యథావిధిగా కొనసాగుతుంది. అయితే ఈ ఎస్ఎస్‌డీ టోకెన్లను ఆన్‌లైన్‌లో ఎప్పుడు విడుదల చేస్తారనే తేదీని టీటీడీ ఇంకా ప్రకటించలేదు.

టీటీడీ మరికొన్ని కీలక నిర్ణయాలు

గో సంరక్షణ: ఆలయంలో నిత్య కైంకర్యాలు, శ్రీవారి ప్రసాదాల తయారీకి అవసరమైన స్వచ్ఛమైన పాలు, నెయ్యిని స్థానికంగానే ఉత్పత్తి చేసేందుకు రూ.7.5 కోట్ల వ్యయంతో 500 దేశీయ ఆవులను



కొనుగోలు చేయనున్నారు.పర్యావరణం, పారిశుద్ధ్యం: తిరుమల క్షేత్రాన్ని నెట్-జీరోగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేకంగా పర్యావరణ విభాగాన్ని ఏర్పాటు చేయనున్నారు. అలాగే పారిశుద్ధ్య నిర్వహణ కోసం అదనంగా 348 మంది సిబ్బందిని నియమించనున్నారు.అటవీ పరిరక్షణ: శేషాచలం అటవీ ప్రాంత సంరక్షణ కోసం అటవీశాఖకు రెండేళ్ల కాలానికి రూ.16.4 కోట్లు విడుదల చేయడానికి ఆమోదం తెలిపారు.విద్య, వైద్య రంగాలు: స్విమ్స్ ఆసుపత్రి అభివృద్ధికి అదనంగా రూ.41.23 కోట్లు మంజూరు చేశారు. ఆయుర్వేద కళాశాలలో అదనంగా 20 బీఏఎంఎస్ సీట్లను పెంచనున్నారు. అలిపిరి సమీపంలోని శిల్పకళా కళాశాలలో 229 మంది విద్యార్థుల వసతి కోసం రూ.23 కోట్లతో నూతన హాస్టల్ భవనాన్ని నిర్మించనున్నారు.కేబుల్ బ్రిడ్జి అధ్యయనం: అలిపిరి కాలినడక మార్గంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం నుంచి మోకాళ్లమిట్ట వైపు కేబుల్ బ్రిడ్జి నిర్మాణ సాధ్యాసాధ్యాలపై ఐఐటీ నిపుణులతో సమగ్ర అధ్యయనం చేయించాలని బోర్డు నిర్ణయించింది.

చేవెళ్లలో దొంగతనం ఫిర్యాదు చేసిన మహిళ హత్య: 24 గంటల్లో నిందితుడి అరెస్ట్

ఫోన్ దొంగతనంపై ఫిర్యాదు చేశారనే కోపంతో దారుణం

నిందితుడు 19 ఏళ్ల కేశావత్ శివశంకర్ అరెస్ట్

అతడి నుంచి సెల్‌ఫోన్, హత్యకు వాడిన కత్తి స్వాధీనం

నిందితుడిపై గతంలో ఏపీలోనూ దొంగతనం కేసులు ఉన్నట్లు గుర్తింపు

తనపై పోలీసులకు ఫిర్యాదు చేసిందన్న కక్షతో ఓ మహిళను దారుణంగా హత్య చేసిన 19 ఏళ్ల యువకుడిని చేవెళ్ల పోలీసులు 24 గంటల్లోనే అరెస్ట్ చేశారు. సెల్‌ఫోన్ దొంగతనంతో పాటు బ్యాంక్ ఖాతా నుంచి నగదు బదిలీ చేసిన వ్యవహారం ఈ హత్యకు దారితీసింది. నిందితుడి వద్ద నుంచి దొంగిలించిన మొబైల్ ఫోన్‌తో పాటు, హత్యకు ఉపయోగించిన కత్తిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.వివరాల్లోకి వెళితే.. ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల జిల్లా వెలుగోడుకు చెందిన కేశావత్ శివ శంకర్ వరప్రసాద్ నాయక్ (19), బాతుల గురువులు అనే వ్యక్తి సెల్‌ఫోన్ దొంగిలించాడు. అనంతరం బాధితుడి బ్యాంక్ ఖాతా నుంచి రూ. 45,000 నగదును తన ఖాతాలోకి బదిలీ చేసుకున్నాడు. ఈ విషయాన్ని గమనించిన గురువులు, పద్మ అనే మహిళతో కలిసి ఈ నెల 21న చేవెళ్ల పోలీసులకు శివపై ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు చేసే సమయంలో పద్మ కూడా ఉండటంతో శివ ఆమెపై కక్ష పెంచుకున్నాడు. ఈ క్రమంలోనే శనివారం తెల్లవారుజామున చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫరా కాలేజీ ఎదురుగా ఉన్న రేకుల షెడ్డు వద్ద పద్మపై కత్తితో విచక్షణారహితంగా దాడి చేసి హత్య చేశాడు. అనంతరం నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు.ఈ హత్యపై కేసు నమోదు చేసిన పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టారు. సాంకేతిక ఆధారాల సాయంతో కేవలం 24 గంటల్లోనే నిందితుడు శివను పట్టుకున్నారు. నిందితుడిపై గతంలో ఆంధ్రప్రదేశ్‌లోని వెలుగోడు పోలీస్ స్టేషన్‌లో రెండు దొంగతనం కేసులు నమోదైనట్లు విచారణలో వెల్లడైంది. ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోంది.



బంగాళాఖాతంలో మరో రెండు తుపాన్లు ఏపీతో పాటు ఒడిశా, తమిళనాడుకు ముప్పు



ఇటీవలి రెండు తుపాన్లు రాష్ట్రానికి తీవ్ర నష్టాన్ని మిగి ల్చాయి. అక్టోబరు నెలాఖరులో అర్నబ్, నవంబరు 1న మురసు పెను ప్రభావం చూపాయి. బంగాళాఖాతంలో మరో రెండు తుపాన్లు ఇప్పటికే రెండు తుపాన్లు రాష్ట్రానికి తీవ్ర నష్టాన్ని మిగల్చగా మరో రెండు తుపాన్ల ముప్పు పొంచి ఉందని వాతావరణ విభాగం అంచనా వేస్తోంది. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల ఆధారంగా ఈ నెలాఖరుకు బంగాళాఖాతంలో మరో తుపాను ఏర్పడే అవకాశముందని నిపుణులు అంచనా వేస్తున్నారు. డిసెంబరు మొదటి వారం తర్వాత మరో తుపాను ఏర్పడవచ్చని చెబుతున్నారు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే ఇంకొకటి(మూడో తుపాను) ఏర్పడినా ఆశ్చర్యపోనవసరం లేదని ఏయూ వాతావరణ విభాగాధిపతి ఆచార్య సీవీ నాయుడు తెలిపారు.ఉష్ణోగ్రతలు పెరిగితే దక్షిణ బంగాళాఖాతంలో ఉష్ణోగ్రతలు పెరిగితే అల్పపీడనాలు, వాయుగుండాలు ఏర్పడతాయని చెప్పారు. సముద్రంపై ఆవరించిన రుతుపవనాలు తేమను గ్రహించటంతో అల్పపీడనాలకు అవకాశముందన్నారు. ఇవి తుపాన్లుగా మారి ఏ దిశగా పయనిస్తాయనే అంశంపై స్పష్టత రావాల్సి ఉందని చెప్పారు. ఏపీతో పాటు ఒడిశా, తమిళనాడు, పశ్చిమబెంగాల్‌కు ముప్పు తప్పదని పేర్కొన్నారు. తాజాగా మరో తుపాను ఏర్పడే అవకాశాలున్నాయన్న అంచనాలతో తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.వర్షాలతో వణికించిన మురసు సూపర్ ఎల్‌నినో కారణంగా ఈ ఏడాది రాష్ట్రంలో జూన్ నుంచి అక్టోబర్ వరకు వర్షాలు అంతంతమాత్రమే కురిశాయి. ఖరీఫ్ సీజన్‌ను కరవు కమ్మేసింది. వర్షాభావంతో పంటల సాగు తగ్గిపోగా, భూగర్భ జలాలు అడుగంటి తాగునీటికీ ఎద్దడి తప్పకపోవచ్చన్న సంకేతాలు వచ్చాయి. అక్టోబరు 26-29 మధ్య అర్నబ్ తుపాన్ బాపట్ల నుంచి శ్రీకాకుళం వరకు కుండపోత వర్షాలతో ముంచేసింది. యానాం సమీపంలో తీరం దాటిన ఈ తీవ్ర తుపానుతో వివిధ రంగాలకు సుమారు రూ.4,563 కోట్ల మేర నష్టం జరిగిందని ప్రభుత్వం అంచనా వేసింది. 16 జిల్లాల్లో 3.56 లక్షల హెక్టార్లలో పంటలు దెబ్బతిని, రూ.1,260 కోట్ల మేర పంటనష్టం వాటిల్లింది. ఇక, నవంబరు 3-7 వరకు అతిభారీ వర్షాలతో వణికించిన మురసు తుపాను 17 జిల్లాల్లో పెనుప్రభావం చూపింది. వివిధ రంగాలకు రూ.2,484 కోట్ల నష్టం చేసింది. 1.45 లక్షల హెక్టార్లలో పంటలు పాడై, రూ.1,200 కోట్ల మేర నష్టం వాటిల్లింది.

పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు ఎన్నికల సంఘం అనుమతి



పంచాయతీలలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, విలీనానికి రాష్ట్ర ఎన్నికల సంఘం అనుమతి మంజూరు చేసింది. సిబ్బంది నియా మకం, ఎన్నికల నిర్వహణ ఖర్చులను తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకు ంది.గ్రామ పంచాయతీ ఎన్ని కల్లో అన్ని వార్డుల సభ్యుల స్థానాలకు ఏకగ్రీవంగా ఎన్నికలు పూర్తై కేవలం సర్పంచ్ పదవికి మాత్రమే ఎన్నికలు నిర్వహించాల్సిన పంచాయతీలలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, విలీనానికి రాష్ట్ర ఎన్నికల సంఘం అనుమతి మంజూరు చేసింది. పోలీసు, పోలింగ్ సిబ్బంది నియామకం, రవాణా ఇతర ఎన్నికల నిర్వహణ ఖర్చులను తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. ఈ ప్రక్రియలో ఈ నిబంధనలను పాటించాలని స్పష్టం చేసింది.విలీనం చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటర్ల సంఖ్య 650 మందికి మించరాదు. ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం పోలింగ్ సిబ్బందిని నియమించాలి. ఒకే ప్రాంగణం లేదా ఒకే ప్రాంతంలో ఉన్న పోలింగ్ కేంద్రాలను మాత్రమే విలీనం చేయాలి. వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న కేంద్రాలను విలీనం చేయరాదు. విలీనం చేసిన పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు మార్గనిర్దేశం చేసేందుకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలి.పోలింగ్ కేంద్రాల విలీనంపై ఆయా ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహించడంతో పాటు, పోటీలో ఉన్న అభ్యర్థులకు కూడా సమాచారం అందించాలి. ఈ మేరకు రాష్ట్రంలోని కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా ఆదేశించారు.

సరికొత్త టెక్నాలజీకి నాంది పలికిన టీజీఎస్ఆర్టీసీ 'ఐ-అలెర్ట్'తో ప్రతినెలా రూ.2 కోట్ల ఇంధనం ఆదా



ఇంధనం ఆదా, డ్రైవర్ల పనితీరు అంచనా వేయడానికి టీజీఎస్ఆర్టీసీ 'ఐ-అలెర్ట్' వ్యవస్థను ప్రవేశపెట్టింది. దీంతో దేశంలోనే ఈ సాంకేతికతను తీసుకొచ్చిన తొలి రాష్ట్రంగా నిలిచింది.తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ) సరికొత్త టెక్నాలజీకి నాంది పలికింది. ఇంధన సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి, డీజిల్ పొదుపు పద్ధతులను ప్రోత్సహించడానికి బీఎస్-6 బస్సుల్లో 'ఐ-అలెర్ట్' వ్యవస్థను ప్రవేశపెట్టింది. ఈ సాంకేతికను అందుబాటులోకి తీసుకొచ్చిన తొలి రాష్ట్రంగా తెలంగాణ ఆర్టీసీ నిలిచింది. ఈ వ్యవస్థ ద్వారా నిర్వహణ వ్యయం గణనీయంగా తగ్గడంతో పాటు బస్సుల మొత్తం ఇంధన సామర్థ్యం మెరుగుపడిందని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు.

ప్రతినెలా రూ.2 కోట్ల వరకు ఆదా

నిర్వహణ సక్రమంగా ఉంటే ఆర్థికంగా ఆదా చేయొచ్చని ఆర్టీసీ నిరూపించింది. బస్సుల్లో సురక్షిత ప్రయాణం, డీజిల్ పొదుపు పద్ధతులను ప్రోత్సహించేందుకు అత్యాధునిక సాంకేతికతను విన

తొలివార్త
RNI : TGTEL/25/A0357
www.tolivaartha.com
www.epaper.tolivaartha.com

బిస్లరీ వాటర్ తాగుతున్నారా.. అందులో ప్రమాదకర బ్రోమేట్..!



మనం ప్రయాణాలు చేస్తున్నప్పుడు ఎక్కువగా వాటర్ బాటిల్స్ కొనుగోలు చేస్తుంటాం. బస్టాండ్లలో చాలా వరకు బ్రాండెడ్ కంటే లోకల్ బ్రాండ్లు ఎక్కువగా కనిపిస్తుంటాయి. మెయిన్ బ్రాండ్ల పేరులో ఒక అక్షరం తొలంగించి మరో అక్షరం చేర్చుతారు. మనం ఆతృతలో స్పెలింగ్ చూసుకోకుండా బాటిల్ కొనుగోలు చేసి తాగుతాం. అయితే తాజా ఒక మెయిన్ బ్రాండ్ కు సంబంధించి ఒక వార్త సంచలనం సృష్టిస్తోంది. బిస్లరీ వాటర్ సురక్షితం కాదని ఆదివారం ప్రకటించింది. ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ నమూనా అసురక్షితమని తేలడంతో బిస్లరీ ఇంటర్నేషనల్‌పై విచారణకు అనుమతి మంజూరు చేసినట్లు ఆహార నియంత్రణ సంస్థ నవంబర్ 22న ప్రకటన చేసింది. అసురక్షిత ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ కు సంబంధించి బిస్లరీ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్‌పై విచారణకు అనుమతి మంజూరు చేసినట్లు ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొంది. విశ్లేషణ కోసం బిస్లరీ ఇంటర్నేషనల్ ప్రాంగణం నుంచి ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ (మినరల్ వాటర్ కాకుండా) నియంత్రణ నమూనాను సేకరించారని పేర్కొంది. నిర్ణీత బ్రోమేట్ పరిమితులకు అనుగుణంగా లేదని తేలడంతో ఖీూా చట్టం, 2006 ప్రకారం దీనిని అసురక్షితంగా ప్రకటించామని నియంత్రణ సంస్థ తెలిపింది. కంపెనీ అప్పీల్ మేరకు ఈ నమూనాను రెఫరల్ ఫుడ్ ల్యాబొరేటరీకి పంపగా అందులో పాలీన్యూక్లియర్ ఆరోమాటిక్ హైడ్రోకార్బన్‌లు కనుగొనబడటంతో అది కూడా అసురక్షితమని ప్రకటించిందని నియంత్రణ సంస్థ వెల్లడించింది. హైదరాబాద్‌లో నీటి కష్టాలకు చెక్.. నగరానికి తరలివస్తున్న 40 ఎంజీడీల గోదావరి జలాలు.. ల్యాబ్ పరిశోధనలు, చట్టం ప్రకారం అసురక్షిత ఆహారానికి సంబంధించిన ఉల్లంఘనలను నిర్ధారించాయని తెలిపింది. అందువల్ల, బిస్లరీ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్‌పై ఎఫ్ఎస్ఎస్ చట్టం, 2006 కింద విచారణ ప్రారంభించేందుకు అనుమతి మంజూరు చేసినట్లు ఎఫ్ఎస్ఎస్ఏఐ ప్రకటించింది. వసంత్ మసాలా ప్రైవేట్ లిమిటెడ్, టిట్-బిట్ ఫుడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మిమాన్సా ఇండస్ట్రీస్ మరియు ఆశా కన్ఫెక్షనరీతో సహా మరికొన్ని కంపెనీలపై కూడా విచారణకు అనుమతి ఇచ్చినట్లు ఎఫ్ఎస్ఎస్ఏఐ పేర్కొంది. నియమ నిబంధనలను పాటించనందుకు ఊర్మి లైఫ్‌సైన్సెస్ ఎల్ఎల్‌పి, గౌర్ ఆయుర్వేదిక్ స్టోర్ లైసెన్సులను ఈ నియంత్రణ సంస్థ నిలిపివేసింది. ఆశా కన్ఫెక్షనరీకి వ్యతిరేకంగా ఎఫ్ఎస్ఎస్ఏఐ ఉత్పత్తిని వెనక్కి తీసుకోవాలని (ప్రొడక్ట్ రీకాల్) ఆదేశాలు కూడా జారీ చేసింది. ముందుగా ప్యాక్ చేసిన చాక్లెట్ నింపిన కుకీలు సురక్షితం కాదని తేలడంతో వాటిని ఉపసంహరించుకోవాలని ఆ కంపెనీని ఆదేశించింది. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

ఓర్వకల్లులో రిలయన్స్ అతిపెద్ద పానీయాల తయారీ ప్లాంట్..

రాయలసీమలో వేలాది మందికి ఉద్యోగాలు..



ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతిలో, ముఖ్యంగా రాయలసీమ అభివృద్ధి చరిత్రలో సరికొత్త అధ్యాయం ఆవిష్కృతమైంది. కర్నూలు జిల్లాలోని ఓర్వకల్ పారిశ్రామిక వాడలో రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ నిర్మించిన ఆసియాలోనే అతిపెద్ద పానీయాల తయారీ ప్లాంట్ శనివారం (నవంబర్ 21, 2026) నుండి తన ఉత్పత్తి కార్యకలాపాలను అధికారికంగా ప్రారంభించింది. గత ఏడాది (2025) నవంబర్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరగగా, రికార్డు స్థాయిలో కేవలం 12 నెలల వ్యవధిలోనే నిర్మాణం పూర్తయి ఉత్పత్తి ప్రారంభం కావడం విశేషం. పది ఉత్పత్తి లైన్లతో అత్యాధునిక సాంకేతికతతో ఏర్పాటైన ఈ ప్రపంచ స్థాయి కేంద్రంలో ప్రముఖ స్వదేశీ శీతల పానీయం 'క్యాంపా కోలా' తో పాటు వివిధ రకాల పండ్ల రసాలు ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ తయారీ మొదలైంది. ఈ చారిత్రాత్మక మైలురాయిపై రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా ప్రత్యేక వీడియోను విడుదల చేస్తూ హర్షం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో తమ ప్రభుత్వం అనుసరిస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానానికి ఈ ప్లాంట్ ఒక సజీవ నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. తరతరాలుగా భారతీయులు చూస్తూ పెరిగిన ఐకానిక్ స్వదేశీ బ్రాండ్ క్యాంపా కోలా నేడు రాయలసీమ గడ్డపై పునర్జన్మ పొందిందని.. ఓర్వకల్ నుండి భారతదేశంలోని ప్రతి ఇంటికీ, అలాగే అంతర్జాతీయ మార్కెట్లకు చేరువ కానుందని లోకేష్ వివరించారు. స్వదేశీ బ్రాండ్లు అంతర్జాతీయ దిగ్గజాలతో పోటీ పడుతుండటం.. అందుకు ఆంధ్రప్రదేశ్ వేదికగా నిలవడం ఎంతో గర్వకారణమని ఆయన అభిప్రాయపడ్డారు. భారత సెమీ కండక్టర్ హబ్‌గా తిరుపతి.. 5 వేల ఎకరాల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి కేంద్రం నయా ప్లాన్.. ఈ భారీ ప్రాజెక్టు వల్ల రాయలసీమ ప్రాంత యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు వెల్లువెత్తనున్నాయి. ఓర్వకల్ ప్లాంట్ ద్వారా స్థానికులకు 1,200 ప్రత్యక్ష ఉద్యోగాలు లభించడంతో పాటు, రవాణా, లాజిస్టిక్స్, వ్యవసాయం, అనుబంధ రంగాలలో వేలాది మందికి పరోక్ష ఉపాధి మార్గాలు తెరుచుకోనున్నాయి. ఈ ప్లాంట్‌లో పనిచేస్తున్న స్థానిక యువతను చూస్తుంటే తనకు అత్యంత సంతోషం కలుగుతోందని లోకేష్ పేర్కొన్నారు. నంద్యాలకు చెందిన మహేష్ హరి, కర్నూలుకు చెందిన ఆర్.కె. స్పూర్తి వంటి స్థానిక యువతీయువకులు ఇకపై తమ కెరీర్‌ను నిర్మించుకోవడానికి సుదూర నగరాలకు వలస వెళ్లాల్సిన అవసరం లేకుండా సొంత జిల్లాలోనే ప్రపంచ స్థాయి పరిశ్రమలో పనిచేస్తున్నారని ఆయన ఉదాహరించారు. "యువత ఉద్యోగాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లడం కాదు, పరిశ్రమలే మన యువత వద్దకు రావాలన్నదే రాయలసీమకు మేమిచ్చిన హామీ.. నేడు అది నెరవేరిందని లోకేష్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌పై నమ్మకంతో భారీ పెట్టుబడి పెట్టిన రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు ధన్యవాదాలు తెలిపిన ఆయన, రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ ఇటువంటి పారిశ్రామిక విజయాలను విస్తరింపజేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

నారాయణ హృదయాలయతో ఆస్టర్ డీఎం చర్చలు..!

ఆస్టర్ డిఎం క్వాలిటీ కేర్ లిమిటెడ్ తన ప్రత్యర్థి నారాయణ హృదయాలయ లిమిటెడ్ నుంచి ఉత్తర భారతదేశంలోని ఆసుపత్రులను కొనుగోలు చేయడానికి చర్చలు జరుపుతోంది. ఈ లావాదేవీ విలువ దాదాపు 150 మిలియన్ డాలర్ల వరకు ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. చర్చలు కొనసాగుతున్నాయని, నిబంధనలు మారవచ్చని లేదా ఒప్పందం కుదరకుండానే చర్చలు ముగియవచ్చని ఆ నివేదిక పేర్కొంది. ఈ లావాదేవీకి సంబంధించిన వార్తలను ఆ కంపెనీలు స్వతంత్రంగా ఇంకా ధృవీకరించలేదు. ఆస్టర్ డిఎం, బ్లాక్‌స్టోన్ వ్యాఖ్యానించడానికి నిరాకరించగా నారాయణ హృదయాలయ వైస్ చైర్ వీరేన్ శెట్టి, దీనిని మార్కెట్ ఊహాగానాలు లేదా పుకార్లుగా అభివర్ణించారు.భారతదేశం అంతటా తన ఆసుపత్రుల నెట్‌వర్క్‌ను విస్తరించాలనే ఆస్టర్ డిఎం వ్యూహంలో నారాయణ హృదయాల ఆస్పత్రులు కొనుగోలు చేయాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. తన వృద్ధి ప్రణాళికలలో భాగంగా కంపెనీ గతంలో కూడా కొనుగోళ్లను గుర్తించింది. ఆస్టర్ డిఎంలో బ్లాక్‌స్టోన్‌కు దాదాపు 30 శాతం వాటా ఉందని, సెప్టెంబర్‌లో ఈ కంపెనీని తన టాప్ 10 గ్లోబల్ పెట్టుబడులలో ఒకటిగా అభివర్ణించిందని ఆ నివేదిక విచారించింది. ఆసుపత్రి రంగంలో కొనసాగుతున్న ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడులు, ఏకీకరణల మధ్య ఈ చర్చలు జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. బంగారం ధరలు తగ్గాయి.. పసిడి రేటు ఈ రోజు ఎంతవరకు దిగి వచ్చిందంటే.. నవంబర్ 16, సోమవారం ధరలు ఇవే.. బ్లాక్‌స్టోన్, కేకేఆర్, టీపీజీ, అడ్వెంట్ ఇంటర్నేషనల్, జనరల్ అట్లాంటిక్, సింగపూర్‌కు చెందిన టెమాసెక్ హోల్డింగ్స్‌తో సహా పలు ప్రైవేట్ ఈక్విటీ సంస్థలు గత ఐదేళ్లలో భారతీయ ఆసుపత్రులలో 10 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టాయని నివేదిక పేర్కొంది. సెప్టెంబర్‌లో ఢిల్లీకి చెందిన యథార్థ్ హాస్పిటల్ కంపెనీలో రూ. 31.5 బిలియన్లు, అంటే 337 మిలియన్ డాలర్లకు 25% వాటాను అడ్వెంట్ ఇంటర్నేషనల్ కొనుగోలు చేయడానికి ముందు ఆస్టర్ డీఎం కూడా ఆ కంపెనీలో పెట్టుబడి పెట్టడానికి చర్చలు జరిపిందని ఆ నివేదిక వివరించింది. మే 2026లో నారాయణ హృదయాలయ ఆదాయాల సమీక్ష సమావేశంలో శెట్టి చేసిన వ్యాఖ్యల తర్వాత ఈ అమ్మకంపై ఆసక్తి వ్యక్తమవుతోంది. ఆ సమావేశంలో ఆయన ఉత్తర భారతదేశం అత్యంత సవాలుతో కూడుకున్నదని పేర్కొన్నారు. తమ కంపెనీ మార్కెట్‌లోకి కొత్తగా ప్రవేశించిన సంస్థలలో ఒకటని, తీవ్రమైన పోటీని ఎదుర్కొంటోందని ఆయన వివరించారు. క్యాన్సర్ చికిత్స వంటి ఉన్నత స్థాయి రంగాలలో నైపుణ్యం సరిపోదని, ఎందుకంటే పోటీ ఆసుపత్రులు మరింత దూకుడుగా విస్తరణ వ్యూహాలను అనుసరి స్తున్నాయని కూడా శెట్టి పేర్కొన్నారు డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసే వారు కొద్ది రోజులు ఆగితే బెటర్..!



ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసే వారు కొంత ఆగాలా లేక ఇప్పుడే చేయాలా అనే సందేహాలు వస్తున్నాయి. ఎందుకంటే దేశంలో ద్రవ్యోల్బణాన్ని అదుపులోకి తీసుకొచ్చేందుకు ఆర్బీఐ వడ్డీ రేట్లు పెంచే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇప్పటికే అక్టోబర్ లో రెపో రేట్ ను పెంచింది. దీంతో పలు బ్యాంకులు, ఎన్బీఎఫ్సీలు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను పెంచాయి. ఇప్పుడు డిసెంబర్ లో జరగబోయే ఆర్బీఐ ఎంపీసీ మీటింగ్ లో రెపో రేటు పెంచే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో బ్యాంకులు, ఎన్బీఎఫ్సీలు మరోసారి ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను పెంచే అవకాశం ఉంది.దీంతో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసేవారు ఆలోచిస్తున్నారు. అయితే ప్రస్తుతం పలు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు, ప్రైవేట్ బ్యాంకులు, ప్రభుత్వ బ్యాంకులు, ఎన్బీఎఫ్సీలు ఆఫర్ చేస్తున్న వడ్డీ రేట్లను ఓసారి చూద్దాం. సూర్యోదయ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఐదేళ్ల డిపాజిట్‌పై 8.25 శాతం అత్యధిక రేటును అందిస్తోంది. అనేక ఇతర బ్యాంకులు 7 శాతం లేదా అంతకంటే ఎక్కువ రేట్లను అందిస్తున్నాయి. అయితే అత్యధిక రాబడులు తరచుగా నిర్దిష్ట డిపాజిట్ కాలపరిమితులతో ముడిపడి ఉంటాయని గుర్తుంచుకోవాలి. సూర్యోదయ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ 8.25 శాతం వడ్డీని ఆఫర్ చేస్తోంది. ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ 8.10 శాతం వడ్డీ అందిస్తోంది.గుడ్ న్యూస్.. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లు పెంచిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్.. జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ 8 శాతం వడ్డీరేట్లు అందిస్తున్నాయి. డీసీబీ బ్యాంక్ 7.75 శాతం ఆఫర్ చేస్తుండగా.. ఎస్‌బిఎం బ్యాంక్ ఇండియా 7.65 శాతం వరకు వడ్డీ టెల్లిస్తోంది. బంధన్ బ్యాంక్ 7.45 శాతం వరకు అందిస్తుండగా.. సిటీ యూనియన్ బ్యాంక్ 7.30 శాతం వరకు అందిస్తుంది. ఐడిఎఫ్సి ఫస్ట్ బ్యాంక్, ఇండస్ఇండ్ బ్యాంక్, కర్ణాటక బ్యాంక్, యెస్ బ్యాంక్ 7.25 శాతం వరకు వడ్డీ ఆఫర్ చేస్తున్నాయి. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 7 శాతం వరకు అందిస్తుండగా.. పంజాబ్ & సింధ్ బ్యాంక్ 6.90 శాతం వరకు అందిస్తుంది. బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా 6.85 శాతం వరకు వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఇండియన్ బ్యాంక్ 6.80 శాతం వడ్డీ చెల్లిస్తుండగా.. కెనరా బ్యాంక్ 6.75 శాతం వరకు వడ్డీ ఆఫర్ చేస్తోంది. పెట్టుబడిదారులు కేవలం ప్రకటించిన వడ్డీ రేటు ఆధారంగా మాత్రమే ఎఫ్‌డిని ఎంచుకోకూడదని నిపుణులు చెబుతున్నారు. కాలపరిమితి, గడువుకు ముందే ఉపసంహరించుకుంటే విధించే జరిమానా, వడ్డీ ఆదాయంపై పన్ను వంటివి వాస్తవ రాబడులను ప్రభావితం చేయగలవని గుర్తుంచుకోవాలి. డిపాజిట్ ఇన్సూరెన్స్, క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్ పరిధిలోకి వచ్చే బ్యాంకులలోని డిపాజిట్లకు, వర్తించే నిబంధనలకు లోబడి, అసలు, వడ్డీతో సహా, ప్రతి డిపాజిటర్‌కు, ప్రతి బ్యాంకుకు రూ. 5 లక్షల వరకు బీమా ఉంటుంది. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

స్మాల్ క్యాప్ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెడుతున్నారా..!



గత రెండేళ్లలో స్మాల్ క్యాప్ మ్యూచువల్ ఫండ్ల అంతగా రాణించడం లేదు. నిఫ్టీ స్మాల్‌క్యాప్ 250 ఇండెక్స్ సెప్టెంబర్ 2024లో గరిష్ట స్థాయికి చేరుకుంది. ఆ తర్వాత ఐదు నెలల్లోనే అది 27 శాతం పడిపోయింది. జూలై 2025 నాటికి దాదాపు తిరిగి కోలుకుంది. ఆ తర్వాత మళ్లీ పతనమైంది. మార్చి 2026 నాటికి జూలైలో నమోదైన గరిష్ట స్థాయి కంటే 20 శాతం తక్కువకు పడిపోయింది. మళ్లీ పుంజుకుని సెప్టెంబర్‌లో కొత్త గరిష్ట స్థాయిని తాకినప్పటికీ ఆ తర్వాత 9 శాతం క్షీణించింది. ఇలా రెండుసార్లు భారీగా పడి, రెండుసార్లు కోలుకున్న తర్వాత ఈ సూచీ ప్రస్తుతం ఏడాది క్రితం ఉన్న స్థాయిలోనే కోలుకుంది. ఫిబ్రవరి 2024లో స్మాల్-క్యాప్ ఫండ్‌ల నిర్వహణలో రూ. 2.5 లక్షల కోట్ల పెట్టుబడులు ఉండగా.. అక్టోబర్ 2026 నాటికి ఆ మొత్తం రూ. 4.4 లక్షల కోట్లకు పెరిగింది. ఈ వృద్ధిలో నాలుగో వంతు కంటే కొంచెం ఎక్కువ మాత్రమే ధరల పెరుగుదల వల్ల వచ్చింది. మిగిలిన రూ. 1.4 లక్షల కోట్లు కొత్తగా వచ్చిన పెట్టుబడులే. మార్కెట్ రెండుసార్లు పడిపోయినప్పటికీ పెట్టుబడిదారులు తాము పెట్టిన పెట్టుబడుల కంటే ఎక్కువ మొత్తాన్ని వెనక్కి తీసుకున్న నెల ఒక్కటి కూడా లేదు. మార్కెట్ పడిపోయిన వెంటనే అత్యధికంగా కొత్త పెట్టుబడులు వచ్చాయి. కచ్చితమైన ప్లానింగ్ పెట్టుబడిదారులు పెట్టుబడి పెడుతున్నారని నిపుణులు చెబుతున్నారు. అత్యధిక రాబడి ఇచ్చిన లార్జ్ క్యాప్ మ్యూచువల్ ఫండ్లు ఇవే..! గత 10 ఏళ్ల పనితీరును గమనిస్తే.. సాధారణ స్మాల్-క్యాప్ ఫండ్ ఏడాదికి సగటున 15.2 శాతం రాబడిని ఇచ్చింది. ఇదే కాలంలో మిడ్-క్యాప్ ఫండ్లు 14.3 శాతం, ఫ్లెక్సీ-క్యాప్ ఫండ్లు 11.9 శాతం, లార్జ్-క్యాప్ ఫండ్లు 10.7 శాతం రాబడిని అందించాయి. స్మాల్ క్యాప్ 2020లో భారీగా పతనమైంది. ఆ తర్వాత మరో రెండుసార్లు పడిపోయింది. ఆ తర్వాత స్వల్పంగా రికవరీ అయింది. డిసెంబర్ 2017లో మార్కెట్ విలువ ప్రకారం 251 నుంచి 1,000వ ర్యాంకులో ఉన్న 750 స్మాల్ క్యాప్ కంపెనీలలో కేవలం 34 మాత్రమే అప్పటి నుంచి మిడ్ లేదా లార్జ్ క్యాప్‌లుగా ఎదిగాయి. వాటిలో సగానికి పైగా ఇప్పుడు మైక్రో క్యాప్‌లుగా ఉన్నాయి. స్మాల్-క్యాప్ పెట్టుబడి అనేది పెరుగుదలను అందుకోవడం కన్నా, పతనాన్ని తట్టుకుని నిలబడే విధంగా ఉండాలి. అందుకే తక్కువ అస్థిరత ఉన్న స్మాల్ క్యాప్ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

తెలంగాణలో రికార్డ్ స్థాయిలో పెరిగిన వస్తువుల ఎగుమతులు..!



తెలంగాణలో వస్తువుల ఎగుమతులు 68.3 శాతం వృద్ధిని నమోదు అయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాల ప్రకారం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోని చివరి మూడు ఏళ్లతో పోలిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి మూడు ఏళ్లలో తెలంగాణలో వస్తువుల ఎగుమతులు పెరిగాయి. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ కమర్షియల్ ఇంటెలిజెన్స్ అండ్ స్టాటిస్టిక్స్ అందించిన వివరాల ప్రకారం వస్తువుల ఎగుమతుల సగటు వార్షిక విలువ 2020-23 కాలంలో రూ. 79,000 కోట్లు ఉండగా, 2023-26 కాలానికి అది రూ. 1.33 లక్షల కోట్లకు పెరిగింది. రాష్ట్ర ఎగుమతుల వృద్ధికి ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్ ఉత్పత్తులు దోహదపడ్డాయని పరిశ్రమల శాఖ పేర్కొంది. ఈ ఆరేళ్ల కాలంలో తెలంగాణ నుంచి వస్తువుల ఎగుమతులు 2020-21లో రూ. 64,539 కోట్ల నుంచి 2025-26 నాటికి రూ. 1,22,655 కోట్లకు పెరిగాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా రూ. 1,61,843 కోట్ల విలువైన ఎగుమతులు నమోదయ్యాయి. ఇంజనీరింగ్ ఉత్పత్తుల ఎగుమతుల్లో కూడా తెలంగాణ గణనీయమైన వృద్ధిని సాధించింది. ఇంజనీరింగ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ సమాచారం ప్రకారం 2025 అక్టోబర్‌తో పోలిస్తే 2026 అక్టోబర్‌లో ఈ రంగం 69 శాతం వృద్ధిని నమోదు చేసింది. బంగారం ఇప్పుడే కొనుగోలు చేయాలా.. లేకా ఆగాలా..! 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు, అంతకుముందు ఆర్థిక సంవత్సరంలోని ఇదే కాలంతో పోలిస్తే ఇంజనీరింగ్ ఎగుమతులు దాదాపు 31 శాతం పెరిగాయి. వివిధ ఉత్పత్తి విభాగాల్లో, అంతర్గత దహన యంత్రాల విడిభాగాల ఎగుమతులు అత్యధికంగా 244 శాతం వృద్ధిని సాధించాయి. సీసం, సీసపు ఉత్పత్తుల ఎగుమతులు 196 శాతం పెరగగా, రాగి, రాగి ఉత్పత్తుల ఎగుమతులు 106 శాతం వృద్ధిని నమోదు చేశాయి. విద్యుత్ యంత్రాలు, యాంత్రిక పరికరాల ఎగుమతులు కలిపి 2024-25లో రూ. 14,632.20 కోట్లు ఉండగా, 2025-26లో రూ. 17,764.81 కోట్లకు పెరిగాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ. 29,131 కోట్ల విలువైన ఎగుమతులతో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వస్తువుల ఎగుమతుల్లో అగ్రస్థానంలో నిలిచింది. రాష్ట్రం మొత్తం ఎగుమతుల్లో ఈ జిల్లా వాటా 23.75 శాతంగా ఉంది. రూ. 26,437 కోట్ల ఎగుమతులతో హైదరాబాద్ రెండో స్థానాన్ని దక్కించుకోగా రూ. 24,970 కోట్ల ఎగుమతులు సాధించిన సంగారెడ్డి మూడో స్థానంలో నిలిచింది. ఇతర జిల్లాల్లో కూడా తయారీ రంగ ఎగుమతులు గణనీయంగా పెరిగాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో ఎగుమతులు 2024-25లో రూ. 6,818.20 కోట్లు ఉండగా.. 2025-26 నాటికి అవి రూ. 10,648.13 కోట్లకు పెరిగి, 56.17 శాతం వృద్ధిని నమోదు చేశాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎగుమతులు రూ. 3,117.97 కోట్ల నుంచి రూ. 4,119.68 కోట్లకు పెరిగి, 32.13 శాతం వృద్ధిని సాధించాయి. ఈ జిల్లాల్లో నమోదైన వృద్ధి, ప్రాంతీయ అభివృద్ధి కేంద్రాలను ప్రోత్సహించడంపై దృష్టి సారించే ప్రభుత్వ క్యూర్, పూర్, రేర్ అభివృద్ధి నమూనాకు అనుగుణంగా ఉందని ప్రభుత్వం పేర్కొంది. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

ఏపీ ప్రజలకు గుడ్ న్యూస్.. కర్నూలు జిల్లాలో ఆసియాలోనే అతి పెద్ద బేవరేజ్ ప్లాంట్..


<ant



రష్మిక మందన్న 'మైసా' రిలీజ్ వాయిదా.. నవంబర్ 27న రావడం లేదని మేకర్స్ ప్రకటన!

నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'మైసా' విడుదల వాయిదా పడింది. ఈ చిత్రాన్ని తొలుత నవంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయాలని చిత్రబృందం నిర్ణయించింది. అయితే, తాజాగా ఈ విడుదల తేదీని వాయిదా వేస్తున్నట్లు మేకర్స్ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించారు. 'మైసా' ప్రపంచాన్ని ఎటువంటి రాజీ లేకుండా అత్యుత్తమ నాణ్యతతో, సినిమాకు తగిన గొప్ప అనుభూతిని ప్రేక్షకులకు అందించాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ దార్శనికతతో నవంబర్ 27న జరగాల్సిన థియేట్రికల్ రిలీజ్‌ను వాయిదా వేస్తున్నామని, కొత్త విడుదల తేదీని త్వరలోనే ప్రకటిస్తామని స్పష్టం చేసింది. కొత్త రిలీజ్ డేట్ వచ్చేలోపు అభిమానులు ఆ ఉత్సాహాన్ని అలాగే కొనసాగిస్తూ, చిత్రంలోని జోష్ నింపే 'ఓసే రాములమ్మ' పాటను ఆస్వాదించాలని మేకర్స్ కోరారు. రవీంద్ర పుల్లే దర్శకత్వంలో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌ను అన్‌ఫార్ములా ఫిల్మ్స్, టీ-సిరీస్ సౌత్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. వాయిదా వార్తతో అభిమానులు కొంత నిరాశకు గురైనప్పటికీ, నాణ్యత విషయంలో రాజీ పడకుండా సినిమాను తీసుకువస్తున్నారన్న అంశం పట్ల ఆసక్తి వ్యక్తం చేస్తున్నారు.

శ్రద్ధా కపూర్ ట్రెడిషనల్ లుక్.. పసుపు చీరలో మెరిసిపోయిన బాలీవుడ్ బ్యూటీ



సైకిల్ పక్కన దిశా పటానీ అందాల పోజులు.. లేటెస్ట్ ఫొటోలు వైరల్



వెండితెరపై నాగదుర్గ వెలుగు

జానపద పాటలు, కూచిపూడి నాట్యంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో విశేష గుర్తింపు పొందిన నల్లగొండకు చెందిన నాగదుర్గ వెండితెరపై వరుస అవకాశాలతో దూసుకుపోతున్నారు. ఆమె ప్రధాన పాత్రలో నటించిన 'ఇడుపు కాయితం' సినిమా షూటింగ్ ఇటీవల పూర్తయి విడుదలకు సిద్ధం కాగా.. తాజాగా 'శనార్తి' చిత్రంలో నటించేందుకు అంగీకరించారు. జానపద గీతాల ద్వారా తన అభినయం, హావభావాలతో ప్రేక్షకులను అలరించిన నాగదుర్గ ఇప్పుడు పూర్తిస్థాయి సినీ నటిగా మారుతున్నారు. ఇప్పటికే ఆమె నటించిన ఇడుపు కాయితం చిత్రీకరణ పనులు పూర్తయి, విడుదల దశకు చేరుకున్నాయి. మరోవైపు కొత్త ప్రాజెక్ట్ శనార్తి సినిమాకు నాగదుర్గ పచ్చజెండా ఊపారు. కథాంశం, తన పాత్రకు ప్రాధాన్యం ఉన్న నేపథ్యంలో ఈ చిత్రంపై ఆమె ఎంతో ఆశలు పెట్టుకున్నారు. త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనున్న శనార్తి సినిమాతో ఆమె కెరీర్‌లో మరో కీలక ఘట్టం మొదలవనుంది.

కళాసేవలోనూ ముందుంటూ...

ఒకవైపు జానపద పాటలు, యూట్యూబ్ ఇన్‌ఫ్లుయెన్సర్‌గా, మరోవైపు సినిమా షూటింగ్‌లతో ఎంత బిజీగా ఉన్నా.. నాగదుర్గ తన మూలాలను, కళాసేవను మర్చిపోలేదు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో కూచిపూడిలో పీజీ పూర్తి చేసిన ఆమె, భవిష్యత్‌లో పీహెచ్‌డీ చేయాలనే లక్ష్యంతో ఉన్నారు. నల్లగొండలో నాగదుర్గ నాట్యాలయం పేరుతో కూచిపూడి శిక్షణ కేంద్రాన్ని నిర్వహిస్తూ, విద్యార్థులకు నాట్యం నేర్పిస్తూ వారాంతాల్లో స్వస్థలానికి వచ్చి కళాభివృద్ధికి పాటుపడుతున్నారు.

కూచిపూడి నుంచి మొదలైన పయనం

ఉమ్మడి నల్లగొండ జిల్లా అడ్డగూడూరు నాగదుర్గ స్వస్థలం. ఉద్యోగరీత్యా తల్లిదండ్రులు నల్లగొండలో స్థిరపడ్డారు. నాగదుర్గ పదో తరగతి వరకు నల్లగొండలో చదువుకుని, హైదరాబాద్‌లో ఇంటర్, బీఎస్సీ పూర్తి చేశారు. చిన్ననాటి నుంచే నృత్యంపై ఉన్న మక్కువతో కూచిపూడిలో శిక్షణ తీసుకున్నారు. 2021లో 'తిన్నాతీరం పడతలే' జానపద పాటతో నటనలోకి అడుగుపెట్టిన ఆమె. నాలుగేళ్ల వ్యవధిలో సుమారు 300 జానపద పాటల్లో నటించి యూట్యూబ్‌లో కోట్లాది వ్యూస్, 100 మిలియన్ మార్క్‌ను అందుకున్నారు. శాస్త్రీయ నృత్యం నుంచి జానపదంలోకి వచ్చి, ఇప్పుడు వరుస సినిమాలతో వెండితెరపై తనదైన ముద్ర వేసేందుకు సిద్ధమయ్యారు.



PUBLISHED AND OWNER BY LINGALA NARENDER Published at 10-1-1-/A, THRIMURTHY COLONY,PRIYADARSHINI PARK BESIDE,SAROOR NAGAR,RANGAREDDY District TELANGANA - 500035. Printed at SMILYSONLINE 6-7-48,VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District,TELANGANA - 500070. EDITOR LINGALA NARENDER RNI NO. : TGTEL/25/A0357 ,CELL : 9010880040